విశాలాంధ్ర
దిన పత్రిక
చందా వివరాలు
16 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-88	రు. 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No: 75301

ఉదయం

*** Regd No: 203

విశాలాంధ్ర

సంపుటి 23 సంచిక 246 | విజయవాడ 3-12-73 సోమవారం | 4 పేజీలు 16 పైసలు

704294

గుజరాత్‌లో బయల్పడిన కొత్త రాతి యుగం గుహ

బరోడా, డిసెంబర్ 1

కొత్త రాతి యుగానికి చెందిన ఒక గుహ నేడు గుజరాత్‌లోని పంచ మహల్ జిల్లాలో ప్రప్రథమంగా బయల్పడింది

గుజరాత్‌లోని కొత్తరాతి యుగంపైన పరిశోధనలు జరపడానికి ఇష్టా కాలూకాలోని మహేశ్వర్‌కొండదగ్గర బయల్పడిన లః అవశేషాలు ఆసార అవకాశాలను కలిగిస్తున్నాయని మహారాజాసాయాజీరావ్ విశ్వ విద్యాలయం ఆర్కియాలజీ ఏప్షియంట్ హిస్టరీ ప్రొఫెసర్ శ్రీఆర్.ఎన్. మెహతాచెప్పారు.

వ్యవసాయం, పట్టణ ఆస్తులపై అధికంగా ప్రత్యక్ష పన్నులు

ఐదవ ప్రణాళిక విధానపత్రం ముసాయిదా సూచన: ఈవారంలోనే జాతీయ అభివృద్ధి మండలి సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 2

ప్రత్యక్ష పన్నులరేటును ముఖ్యంగా పట్టణ ఆస్తులపై పెంచాలని అయిదవ పంచవర్ష ప్రణాళికా విధాన పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్రాల స్థాయిలో వ్యవసాయంపై ప్రత్యక్ష పన్నులను విధించటం ద్వారా పన్నుల రాబడిని పెంచాలని కోరటం జరిగింది.

నగలు పాదుని జీవన వ్యయంతో సంబంధం లేని వినిమయ వస్తువులపై క్రమానుగత వర్తకపరో ఎక్సైజ్ డ్యూటీని విధించాలని సూచించారు

ఈ వారాంతంలో జాతీయ అభివృద్ధి మండలిసమావేశాన్ని నిర్వహిస్తుంది ప్రణాళికలో పొందుపరచబడిన ప్రాధాన్యతలను అనుగుణంగా ప్రభుత్వం ప్రయివేటు రంగాలలో ఉత్పత్తి విధానాలు, దిగుమతి లైసెన్సుల విధానం, విదేశీమారక ద్రవ్య విధానాలు, పన్నుల విధానాలు, ఆర్థిక సంస్థల రుణ విధానాలు, విదేశ సహాయ వినియోగం తదితరాలు వుండాలని సూచించారు

వార్షిక ప్రణాళికపై చర్చలు

అయిదవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరం 1974-75 వార్షిక ప్రణాళికపై ప్రణాళికా సంఘం డిసెంబరు 10 వ తేదీన కేంద్ర మంత్రిత్వశాఖలతో చర్చలు ప్రారంభిస్తుంది.

అయిదవ ప్రణాళిక మొదటి సంవత్సరం పెట్టుబడులు అయిదవ ప్రణాళికలో ప్రభుత్వ రంగానికి కేటాయించిన మొత్తంలో 14 శాతం అనగా రు. 6,200 కోట్ల మేరకు వుండాలని ప్రణాళికా సంఘం శాస్త్రీయంగా నిర్ణయించింది.

1974-75 సంవత్సరం రాష్ట్రాల వార్షిక ప్రణాళికలపై ప్రణాళికాసంఘం డిసెంబరు 15 నుండి వివిధ రాష్ట్రాలముఖ్యమంత్రులతో సంప్రదింపులు ప్రారంభిస్తుంది.

జనవరి మధ్యభాగానికి కేంద్ర మంత్రిత్వ శాఖలతోను రాష్ట్రాలతోనూ ప్రణాళికాసంఘం జరిపే చర్చలు పూర్తి అవుతాయని తెలుస్తున్నది.

ఆకాశవాణి నుంచి టెలివిజన్‌ను వేరు చేయడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 2

ఆకాశవాణి నుంచి టెలివిజన్‌ను వేరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినది కేంద్ర సమాచార, ప్రసారమంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ తెలిపారు.

ఢిల్లీ టెలివిజన్ కేంద్రానికి సంబంధించిన సంహా కమిటీ ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై ప్రకటన చేశారని అధికార ప్రకటన ఒకటి తెలిపింది.

టెలివిజన్‌ను విస్తృతపరచే కార్యక్రమం సాగుతున్నదని, అందువలన దృష్టిని కేంద్రీకరించడం అవసరం గనుక ఈ చర్య తీసుకొనవలసి వచ్చిందని ఆయన చెప్పారు.

భ్రష్టుపట్టిన "మహా వీరుడు"

జెరూసలెం, డిసెంబరు 2

ఇటీవలి యుద్ధంలో ఇజ్రాయిల్ మహా జయాలవల్ల రక్షణమంత్రి మోషేదయాన్ దేశంలో అప్రతిష్టపాలయ్యారు.

'అరబ్‌ను మట్టికరిపించిన మహా వీరుడు'గా ఆయనను దేశంలో పెద్దపీటనున్న విషయం తెలిసిందే. కాని ఇప్పుడు దయాన్ రాజీనామాకై డిమాండ్లు కోకొల్లలుగా వస్తున్నాయి. ఆయన సన్నిహిత మిత్రులు కూడా వ్యతిరేక ఘన్యాదు.

గతవారం దయాన్ లేబర్ పార్టీ కివెంచిన వారితోనహా జనం అయన్నుచూసి ఈలలు వేసి గోల చేశారు. యుద్ధానికి ముందు 80 శాతం ఎత్తున వున్న ఆయన ప్రతిష్ట 45 శాతానికి దిగజారిపోయింది.

దయాన్ రాజీనామాచేయాలని ఒకకల్నల్ పత్రికలో ఉత్తరం రాశారు. అక్టోబరు యుద్ధంలో అయిన కాస్ట, చేతులు పోయాయి. కల్నల్‌కూడా దయాన్ లేబర్‌పార్టీకి చెందిన వారే

ఏది ఏమైనా రాజీనామా చేయబోను అని ప్రకటిస్తున్నారు దయాన్.

విదేశీ వస్తువుల స్వాధీనం

సూరత్, డిసెంబర్ 1

సూరత్‌లోని 2 గ్రామాల్లో రు. 10 లక్షల విలువగల విదేశీ వస్తువులను రెండు రోజుల క్రితం పట్టుబడినట్టు కస్టమ్స్ అధికారులు నేడిక్కడ తెలియజేశారు.

హిందూ మహా సముద్రంలో

అమెరికా నౌకలతిష్టకు పలు దేశాల వ్యతిరేకత

న్యూఢిల్లీ, డిసెంబరు 1

హిందూమహా సముద్రంలో అమెరికా గస్తీ నౌకల ఉనికిని గురించి అమెరికా చేసిన ప్రకటనను తీరప్రాంత దేశాలు ఖండిస్తాయని ఇక్కడి నరీక్షకులు భావిస్తున్నారు అమెరికా ప్రకటనపై అధికారవర్గాలు ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

హిందూమహా సముద్రంలోకి తమగస్తీ నౌకలను తరచుగా క్రమబద్ధంగా పంపు తామని అమెరికాప్రకటించింది. ఐ.రా.స.లో ఈ సమస్యకు సంబంధించిన దేశాల సంప్రదింపులు కొనసాగిస్తున్న సందర్భంలోనే అమెరికా ఈ ప్రకటన చేసింది.

హిందూమహాసముద్రంలో అమెరికా నౌకల ఉనికివట్టుపై భారత ప్రభుత్వం తన ఆందోళనను ఇప్పటికే ప్రకటించింది.

హిందూమహా సముద్రంలో స్థావరాలు అక్కర్లేదు సోవియట్ స్పష్టీకరణ

సింగపూర్, డిసెంబరు 1

ఆసియాలోగా దీ హిందూమహాసముద్రంలోగాని తమకు స్థావరాలు అక్కరలేవని ఇక్కడి సోవియట్ రాయబారి వెజ్రో కన్నికోవ్ నిన్న స్పష్టంచేశారు.

ఆసియాలో సమిష్టి భద్రత జరగాలని తాము భావిస్తున్నామని విదేశీ విలేకరుల కిచ్చిన విందులో చెప్పారు. హిందూమహా సముద్రంలో మా ఉద్దేశాల గురించి వచ్చిన దేశస్తులు భయపడితే వారు పొరపడినట్టే. భద్రత బృందంలో చైనాను చుట్టవేస్తామని చైనావారు అనుకుంటే వారూ పొరబడినట్టే అన్నారు.

"హిందూ మహా సముద్రంలో స్థావరాలు మేం కోరుకోవటంలేదు.

సోవియట్ నౌకలు ఏ తీర దేశానికి వ్యతిరేకం కాదని మీకు హామీ నిస్తున్నా" అన్నారు.

పాక్ పారుడికి 5 సం॥ల జైలు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

రెండు సం॥ల క్రితం యమునా నదిని కలుషితం చేయడానికి ప్రయత్నించిన నందుదగాను మిడ్ డిన్ అనే పాక్ పౌరుడికి 5 సం॥ల కఠిన శిక్ష విధిస్తూ అడిషనల్ సెషన్స్ జడ్జి ఎస్. చాదురి తీర్పు చెప్పారు.

బాంబు దాడిలో అచక్‌జాయ్ మృతి

భుట్టో అనుకూల నేషనల్ అవామీ పార్టీ నాయకులు

న్యూఢిల్లీ, డిశంబరు 2

భుట్టో అనుకూల నేషనల్ అవామీ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ సమద్ అచక్‌జాయ్ నేటి ఉదయం తన స్వగృహంలో చేతి బాంబుల దాడిలో చనిపోయినట్లు పాక్ రేడియో తెలియజేసింది.

క్వెట్టానుండి అందిన వార్తలనుపేర్కొంటూ సాయుధులైన కొంతమంది దుండగులు అచక్‌జాయ్ నివాసగృహంపై చేతి బాంబులు విసిరారని తెలిపింది. దాడి వివరాలు యింకా తెలియ రాలేదు.

బెలూచిస్తాన్ జాతీయ సంస్థ అంజుమన్ ఇ వతన్ వ్యవస్థాపకులైన అబర్ జాయిని బెలూచీ గాంధీ అని పిలుస్తారు.

గత కొద్ది సంవత్సరాలుగా ఆయన బెలూచిస్థాన్ రాజకీయాలలో దూరంగా వుండున్నారు. ఆయన ఖాన్ అబ్దుల్‌వలీఖాన్‌కు వ్యతిరేకంగా, భుట్టో అనుకూలుడిగా మారినట్లు తెలుస్తున్నది.

హైద్రాబాద్‌కు హుసాక్

ఈ నెల 5 వ తేదీన

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి డా. గుస్తావ్ హుసాక్ ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ వస్తారు. ఢిల్లీలో దర్శనం అనంతరం ఆగ్రా వెళ్ళి తాజ్‌మహల్‌ను సందర్శించిన అనంతరం ఆయన హైదరాబాదు వస్తారు.

ఈనెల 8 న హైద్రాబాద్‌లోని భారత్ హెవీ ఎలక్ట్రికల్ ఫ్యాక్టరీని సందర్శిస్తారు.

తర్వాత 7 వ తేదీన బెంగుళూరు వెళ్ళి హిందుస్థాన్ మెషిన్ టూల్స్ ఫ్యాక్టరీ, భారత్ ఎలక్ట్రానిక్స్‌లను సందర్శిస్తారు.

కేరళ, బొంబాయి రాష్ట్రాల్లోకూడా డాక్టర్ హుసాక్ పర్యటిస్తారు. త్రాంబేలోని అణు శక్తి రియాక్టర్‌ను సందర్శిస్తారు. బొంబాయి నుండి ఆయన స్వదేశానికి వెళతారు.

ఎరువుల వ్యాపారి అరెస్టు

కరంగల్, డిసెంబరు 2

స్థానిక ఎరువుల కంపెనీ యజమాని శ్రీ వెంకటేశ్వరరావునుఅంతరంగిక భద్రతా చట్టంక్రింద గత శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు.

ఎరువుల బ్లాక్ మార్కెట్ నేరం క్రింద ఆయన్ను అరెస్టు చేసినట్లు జిల్లాకలెక్టర్ శ్రీ మాధవరావు నిన్న యిక్కడ తెలిపారు.

ఇదిలాఖరు

"మీ నాన్న నన్ను రైల్వేబోర్డు సభ్యుడని తిడతాడేంటి ?"

"ఏనికిమాలినవాడని అనడానికి పర్యాయ పదంగా అలా అంటారులెండి."

ఉరుగ్వే కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

మాంటెవిడో, డిసెంబర్ 2

ఉరుగ్వే కమ్యూనిస్టుపార్టీని నిషేధిస్తూ ప్రభుత్వం నిన్న ఉత్తర్వు చేసింది

కమ్యూనిస్టుపార్టీ పత్రికలు "ఎల్‌పాపులర్" "క్రానికా" లను మూసివేసింది. లాటిన్ అమెరికా తూర్పుకోస్తాలో బ్రెజిల్, అర్జెంటైనాలమధ్య ఉంటే ఉరుగ్వేలో కమ్యూనిస్టు పార్టీ 57 సంవత్సరాల క్రితం జన్మించింది. ఈ ఖండంలోకెల్లా అతిచిలియమైన కమ్యూనిస్టు పార్టీలలో ఇదొకటి.

అధ్యక్షుడు జనరల్ డాన్ ఫ్రాన్‌బెర్రీ ప్రభుత్వం ఇటీవలవామపక్షులకూ-ముఖ్యంగా కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సాగిస్తున్న అణచివేత కార్యక్రమంలో భాగంగా నిన్నటి దిక్రీ జారీచేయబడింది.

కేంద్ర, రాష్ట్రనాయకులమధ్య మరోదఫా చర్చలు

నాయకత్వ సమస్యపై శ్రీ శర్మ ప్రభృతులు ఢిల్లీపయనం

హైదరాబాద్, డిసెంబరు 2

రాష్ట్రనాయకత్వ సమస్యపై కేంద్ర నాయకులు శ్రీయుతులు శంకర్‌దయాళ్‌శర్మ, ఉమాశంకర్ దీక్షిత్, శ్రీమతి చంద్రశేఖరన్‌లు రాష్ట్ర నాయకులతో మరోదఫా నేటి ఉదయం చర్చలు జరిపారు.

కేంద్ర నాయకులతో చర్చలు జరిపిన వారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి, ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ నాయకులు శ్రీ యుతులు బి.వి. సుబ్బారెడ్డి, పి. జనిరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు వున్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటీలోని అసమ్మతివర్గంవారు నేటి ఉదయం కేంద్ర నాయకులను కలుసుకొని ఒక మెమొరాండాన్ని అందజేశారు. శ్రీ జె వెంగళరావు అభ్యర్థిత్వాన్ని మెమొరాండంలో వారు వ్యతిరేకించారు. నూతన నాయకుని ఎన్నిక విషయంలో శ్రీ బ్రహ్మానందరెడ్డిని సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు. విజ్ఞాపన పత్రంపై ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటికి చెందిన 48 మంది సభ్యులు సంతకాలు చేశారని వారు చెప్పారు.

నూతన నాయకునిగా ఎవరిని కోరుకుంటున్నారో తెలియజేయాలని గతరాత్రి కేంద్ర నాయకులు ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ కమిటి నాయకులను కోరినట్లు తెలుస్తున్నది.

ఏ ఒక్క అభ్యర్థికి తాము వ్యతిరేకం కాదని, ప్రధాని నిర్ణయానికి కట్టుబడివుంటామని కమిటీ నాయకులు కేంద్ర నాయకులకు నేటి ఉదయం తెలియజేశారని తెలుస్తున్నది. మజ్బూత్ర మళకాన్ని సమర్థవంతంగా అమలు పరచటానికిగాను నూతన నాయకునిగా శ్రీ యన్. రామచంద్రారెడ్డిని గాని లేదా శ్రీ జె. వెంగళరావునుగాని ఎన్నిక చేయడం దాగుంటుందని వారు చెప్పినట్లు పి. టి. ఐ. తెలియజేస్తున్నది.

ఢిల్లీ పయనం

హైదరాబాద్, డిసెంబరు 2

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి యం. చంద్రశేఖరన్, కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌లు నేటి ఉదయం యిక్కడనుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

వారి వెంట కేంద్ర రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా కూడా వున్నారు.

సంతకాల సేకరణపై శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఖండన

హైద్రాబాద్, డిసెంబరు 2

రాష్ట్ర లెజిస్లేచర్‌కాంగ్రెస్‌పార్టీ నాయకత్వ పదవికి శ్రీ జె. వెంగళరావు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూకొందరు మాజీ ఆంధ్ర పేర్పాటు వాద కాంగ్రెసు కార్యాచరణ సమితి సభ్యులు కాంగ్రెసు అధ్యక్షులు డా. శంకర్‌దయాళ్ శర్మను మెమొరాండాన్ని సమర్పించడాన్ని మాజీ ఉపముఖ్య మంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడిక్కడ ఖండించారు

ఇది పార్టీ బక్కతరుగాని, క్రమశిక్షణకు గాని మంచిది గాదని ఆయన చెప్పారు.

నాయకత్వ సమస్యపై నిర్ణయాన్ని ప్రధానికి అప్పగిస్తూ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించిన అనంతరం సంతకాలు సేకరించడానికిగల వారి హక్కును గురించి ఆయన ప్రశ్నించారు.

ప్రధానితో సంప్రదింపుల అనంతరం చర్చలుసగాను రాష్ట్ర నాయకులను ఢిల్లీకిఆహ్వానించవచ్చునని ఆయనతెలిపారు.

నిన్న, మొన్నటివరకుబద్ధవైషమ్యంగావున్న బ్రహ్మానందరెడ్డి, నరసింహారావు అనుయాయులు ఎలాకలిశారో తనకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

నాయకుణ్ణి నిర్ణయించేముందుగా శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావులతో ప్రధాని సంప్రదించాలని వారి అనుయాయులు కేంద్రనాయకులను కోరిన విషయాన్ని ప్రస్తావిస్తూ, నిర్ణయాన్ని ప్రధానికి వదలి వేసినపుడు కొందరిని సంప్రదించి నిర్ణయం చేయాలనేదానికి తావు ఎక్కడ ఉన్నదని ఆయన ప్రశ్నించారు.

కార్యాచరణ సమితియే అభ్యర్థినైనా బలపరుస్తున్నదా అని ప్రశ్నించగా లేదని సమాధానమిచ్చారు,

మంచివరిశాలను సాధించ గలిగిన ధైర్య సాహసాలు గలిగిన వ్యక్తిని రాష్ట్ర నాయకుడిగా నిర్ణయించాలని ఆయన చెప్పారు.

త్వరలో ఫైజల్ సోవియట్ పర్యటన

జువాయస్, డిసెంబర్ 2

సౌదీ అరేబియా రాజు ఫైజల్ వచ్చే రెండు వారాల్లో సోవియట్‌లో పర్యటించవచ్చునని జువాయస్ దినపత్రిక అల్‌సియాసా కథనం.

సోవియట్ - సౌదీ అరేబియాల మధ్య దౌత్య సంబంధాలు లేవు ఫైజల్ బహుశా సోవియట్ పర్యటించక పోవచ్చునని వీరుట్‌లోని సౌదీఅరేబియా రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు.

గతవారం సౌదీఅరేబియా అదికార్లు 1800 మంది రాజకీయ ఖైదీలను విడుదల చేశారనీ,వీరిలో అత్యధికులు కమ్యూనిస్టులనీ జువాయస్ పత్రికకనింది. సౌదీఅరేబియాలో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం ఉన్న విషయం పాఠకులకు విదితమే.

రైల్వే వర్కర్సు యూనియన్ ఏర్పాటు

బిట్రగుంటలో ఎ. ఐ. టి. యు. సి. నాయకత్వాన

బిట్రగుంట, డిసెంబరు 2

బిట్రగుంటలో నవంబరు 29 వ తేదీన ఎ. ఐ. టి. యు. సి నాయకత్వాన రైల్వే కార్మికులు, కార్యకర్తలు సమావేశమై, సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్స్ యూనియన్ అడ్‌హాక్ కమిటిని ఏర్పరచుచున్నారు. త్వరలోనే సభ్యత్వ ఉద్యమాన్ని పూర్తి చేసి, యిక్కడే ద్రాంచి మహాసభ జరపాలని తీర్మానించారు.

రైల్వే డాయిలర్ మేకరు శ్రీ కె. కొండయ్య సభకు అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ తోన్యభట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ధారవరిశంలో గల గుర్తింపు బడ్డ, రెండు ఫెడరేషన్‌ల పాత్రను వివరిస్తూ, ఈ ఫెడరేషన్‌లు, కార్మికవర్గ కోర్కెలం పరిష్కారంలో పోటీపడక, రైల్వే బోర్డు కనుసన్నలలో మెలగుటలో పోటీ పడుతున్నాయనీ అన్నారు. తద్విరుద్ధంగా రైల్వే రంగంలో అనేక తరహాల సంఘాలు పుట్టుకొచ్చాయని అన్నారు. ఇటీవల జరిగిన రన్నింగు స్టాఫు సమ్మె సందర్భంగా ఈ రెండు ఫెడరేషన్‌లు అనుసరించిన వైఖరిని వివరించి, రైల్వే కార్మిక వర్గాన్ని ఈ ఫెడరేషన్‌లు యింక ఎంతమాత్రం రక్షించ జాలవని నిర్ణయానికి వచ్చి, ఎ. ఐ. టి. యు. సి నాయకత్వం క్రింద రైల్వే వర్కర్సు యూనియన్‌ను స్థాపించుటకు నిర్ణయించవలసి గలదని హామీ యిచ్చారు.

వెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య, కావలిశాఖా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఆర్. సుందరరావు. కావలి పట్టణ న్యాయవాదులు, ట్రేడ్ యూనియన్ నాయకులు అయిన శ్రీ మి. వి. నరసింహారావ్యులు, నూతనంగా అవతరిస్తున్న వర్కర్సు సమస్యలు పరిష్కరించబడలేదని, అలాగే లక్షలాదిగా యు. యస్. ఆర్. వర్కర్ల సమస్యలు అపరిష్కారంగానే వున్నాయని, సిమెంటు తదితర పరిశ్రమలో పోల్చిచూస్తే, రైల్వేలో పనిచేస్తున్న నాల్గవ తరగతి వుద్యోగుల వేతనాలు దారుణంగా వున్నాయని. ఈ సమస్య లన్నిటినీ పరిష్కరించాలంటే పోరాట పటిమగల సంఘం అవసరమని తెలిపారు.

అంతరమముందు ప్రయివేటు శ్రీ పి. వి రావు సభ వుద్దేశాలను వివరించారు.

విజయవాడ ద్రాంచి రైల్వే వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ దేశంగు రాజు మాట్లాడుతూ, గుర్తింపబడిన ఫెడరేషన్ నాయకత్వం ఏ విధంగా తమ కయిష్టమైన వారిపై వగసాధింపు చర్యలు తీసుకుంటున్నదీ, విజయవాడ, తదితర ద్రాంచీలలోని పరిస్థితులను వివరించారు.

సభలో శ్రీయుతులు బి. రామమూర్తి, ఇ. శేషయ్య, యం. వీరయ్య, తదితరులు మాట్లాడినారు. మాట్లాడినవారందరు దాదాపు ఎ.ఐ.టి.యు.సి. నాయకత్వం క్రిందవున్న యూనియన్‌లో చేరుటకు తమ సంసిద్ధతను తెలియచేస్తూ, రైల్వే కార్మిక పోరాటాలలో తమ్రత సృష్టించిన బిట్రగుంటలో రైల్వే వర్కర్సు యూనియన్‌ను పటిష్టంగా నిర్మించ గలమని హామీ యిచ్చారు.

వెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య, కావలిశాఖా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఆర్. సుందరరావు. కావలి పట్టణ న్యాయవాదులు, ట్రేడ్ యూనియన్ నాయకులు అయిన శ్రీ మి. వి. నరసింహారావ్యులు, నూతనంగా స్థాపించబోయే యూనియన్‌కు తమ సహకారం తప్పక అందించ గలదని తెలిపారు.

తదనంతరం, రైల్వే వర్కర్ల పోరాటాలలో, ముందు నిలబడి, అనేక కష్టనష్టాలను అనుభవించుటకు తట్టుకొని నిలబడిన పి. యు. కాప్రేడ్ శ్రీ ఇ. శేషయ్య అధ్యక్షులుగా, శ్రీ యం వీరయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ పి. వి. రావు కార్యదర్శిగా, శ్రీ కె. కొండయ్య కోశాధికారిగా శ్రీ పి.వి. సుబ్బారావు అర్గనైజింగ్ కార్యదర్శిగా సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్సు యూనియన్‌కు అడ్ హాక్ కమిటీ ఏర్పాటు చెయ్యబడింది. వెంటనే సభ్యత్వం పూర్తిచేసి, బిట్రగుంటలో పెద్ద ఎత్తున ద్రాంచి మహాసభ జరపాలని తీర్మానించారు

సభకు ముందు శ్రీయుతులు మోహన్ కుమారమంగళం, సతీష్ లూంబా, బాలదండాయుధం, బూరాడ సీతారామయ్య మరణానికి సంతాపం ప్రకటించారు.

ఈ క్రింది తీర్మానాలు చేశారు:

లోకోమోటివ్ రన్నింగు స్టాఫు సమస్యలను పరిష్కరించుటలో రైల్వే బోర్డు అనుసరిస్తున్న దాష్టీకాన్ని విరమిస్తూ వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలనీ, నాలుగునెలలుసర్వీసు గల్గిన ఇ. యస్. ఆర్. స్టాఫును రెగ్యులర్ చేయాలని, వారికి రోజుకు రూ. 8/- కనీస వేతనం ఇవ్వాలనీ, షోలాపూర్ డివిజన్‌ను సెంట్రల్ రైల్వేలో చేర్చాలని గుంతకల్ డివిజన్‌ను సౌత్, సెంట్రల్ రైల్వేలో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

డా. హుసాక్ ఢిల్లీ పయనం

ప్రాగ్, డిసెంబర్ 2

భారతదేశంలో ఆరు రోజులపాటు పర్యటించేందుకు జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి డాక్టర్ గుస్తావ్ హుసాక్ నాయకత్వాన ఉన్నతాధికార ప్రతినిధి వర్గం నేడిక్కడనుండి న్యూఢిల్లీకి బయలుదేరింది.

డాక్టర్ గుస్తావ్ హుసాక్‌కు బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చేందుకుగాను చురుగా సన్నాహాలు జరుగుతున్నట్టు ఢిల్లీ నుండి యు. ఎస్. ఐ. విలేకరి తెలియజేస్తున్నారు.

ఈ పర్యటనవల్ల ఉభయ దేశాల ఆర్థిక సహకారం దాగా పెరగడానికవకాశం ఉందని గుస్తావ్ పర్యటనకు ఆర్థిక,వాణిజ్య, రాజకీయ ప్రాధాన్యత ఉన్నట్టు జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక రూడ్‌ప్రావో వ్రాసిందని పి.టి.ఐ తెలుపుతోంది.

ఈ పర్యటనకు విస్తృతమైన అంతర్జాతీయ రాజకీయ ప్రాధాన్యత ఉందని ఆ పత్రిక రాసింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె మంత్రివర్గ సహచరులు విమానాశ్రయంవెళ్ళి, గుస్తావ్ హుసాక్‌ను తోడ్కొని వస్తారు

హుసాక్ రాగానే మొదట ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరుపుతారు.

మధ్యాహ్నం రాష్ట్రపతి, రాష్ట్రపతి భవన్‌లో విందు జరుగుతుంది.

విజయవాడలో పుష్పగుచ్ఛాలు అమ్మబడుతున్నాయి

ఆ తర్వాత ఆయన ఫ్లాన్సంటు భవనానికి వెళ్ళి రెండవదఫా శ్రీమతి గాంధీతో 3 గంటలపాటు చర్చలు జరుపుతారు.

డిసెంబర్ 4 న విదేశాంగశాఖా మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ డా॥ హుసాక్‌కు కలుసుకుంటారు.

ఎర్రకోటలో పౌర సన్మానం

ఎర్రకోటలో గుస్తావ్‌హుసాక్‌కు పౌర సన్మానం జరుగుతుంది.

ఉభయ దేశాల మధ్య దురిలో ఒప్పందంలో అనేక మౌలికాంశాలు ఉంటాయి. ఇంజనీరింగు, ఇంజనీరింగు పరికరాల రంగంలో ఎక్కువ సహకారం పెరిగే అవకాశం ఉంటుంది

పారిశ్రామిక రంగంలో ఉభయ దేశాల మధ్య సహకారం విస్తరణావకాశాలు ఉన్నాయి.

వంపింగ్‌స్టేషన్లకు కావలసిన రివర్సిబుల్ పంపర్ టర్బైన్ల ఉత్పత్తిలో జెక్ సహకారం యిస్తుంది.

హరిద్వార్-భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్, భోపాల్‌లోని హెవీ ఎలెక్ట్రికల్ లిమిటెడ్‌కు సి. కె. డి బ్లాన్‌స్కో, స్కోడా పైజెన్, స్కోడా ఎక్స్‌పర్ట్ అన్నమూడు సంస్థలు పంపర్ టర్బైన్ల ఉత్పత్తిలో సహకరిస్తాయి.

ఎలెక్ట్రిక్ ట్రాన్సుల తయారీ విద్యుత్శక్తి బోదిక వాహనాలఉత్పత్తిలో జెక్ సహకారం పైనహాడా గుస్తావ్ హుసాక్ పర్యటనలోనే ఆ ఒప్పందం జరుపబడుతుందని వర్గీలను అంటున్నారు

సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ జెక్ విస్తృతప్రాతిపదిక పైన సహకారం చేస్తుంది.

స్టీమ్ టర్బైన్లు, ఎలెక్ట్రికల్ జనరేటర్ల కండెన్సింగ్‌ప్లాంట్లు, కంట్రోల్ అండ్ మేజరింగ్ ప్రోసెస్‌లు మొదలైన వాటి రూపకల్పనలో కూడా జెక్ తోడ్పడుతుంది

భారత్‌కు మొదటిదుంటీ జెక్ సహకారం ఎక్కువగా ఇంజనీరింగ్ రంగంలోనే ఉండాలి.

నూనె ధర పెంపు

3 అమెరికా కంపెనీల ప్రకటన

న్యూయార్క్, డిసెంబర్ 2

ఇంధనం ధరలను నిన్నటినుంచిపెంచుతూ అమెరికాలోని మూడు పెద్ద నూనె కంపెనీలు ప్రకటించాయి.

గాలన్ గాసోలీన్‌కు 3.2 సెంట్‌లనుండి గాలన్ డీజెల్ ఇంధనానికి 4.5 సెంట్‌ల వరకూ ధరలు పెరిగాయి.

గాలన్ గాసోలీన్‌కు 3 సెంట్‌లను షెల్ పెంచగా, గాలన్ గాసోలీన్‌కు 2 సెంట్‌లు, డీజెల్ ఇంధనానికి 4.5 సెంట్‌లను అట్లాంటిక్ రిచ్‌ఫీల్డ్ పెంచింది. సునాకో కంపెనీ కూడా ధరల పెంపు ప్రకటించింది.

కొద్ది వారాల్లోనే తాము ధరలు పెంచగలమని యితర కంపెనీలుకూడా తెలిపాయి.

సూపర్ ఏజన్సీ

విద్యుత్ సంక్షోభాన్ని, ఇంధనం రేషనింగునూ వివారించే విషయమై విధాన పత్రం రూపొందించే కొత్త "సూపర్‌ఏజెన్సీ"ని నిక్సన్ ప్రభుత్వం ఏర్పరచనుందని గత రాత్రి వాషింగ్టన్ వర్గాలు తెలిపాయి.

ఆర్థిక శాఖ ఉపమంత్రి విలియం సైమన్ దీనికి అధినేతగా ఉంటారు. రేపు తమ ఏజెన్సీ ఏర్పాటును ప్రకటిస్తారు. దేశమంతటా ఉన్న విద్యుత్‌ను సమన్వయంచేసి దీర్ఘకాలిక విధాన పత్రకం. దాని అమలుపై ఈ సూపర్ ఏజన్సీ నివేదిక సమర్పిస్తుంది.

కేరళలో రేషన్ 160 గ్రాములకు పెంపుదల

తిరువనంతపురం, డిసెంబరు 2

8 వారాల తరువాత కేరళలో నియ్యం రేషన్ తిరిగి రోజుకు 160 గ్రాములకు పెంచబడింది

గత మేనెల 20 వ తేదీన రేషన్ 80 గ్రాములకు తగ్గించబడింది. ఆ తరువాత జూన్ 3 వ తేదీ నుండి 100 గ్రాములకు పెంచారు.

సెప్టెంబరు ఏనమ్ వారంలో 160 గ్రాములకు పెంచారు. అనంతరం కాస్తుకు మరొక గ్రాము యివ్వడం జరిగింది.

ఈ రోజు 160 గ్రాములకు రేషన్ పెంచబడింది. అయితే, గోదుమలకు రేషన్‌షాపులో యివ్వడంలేదు. గోదుమలకు బదులు మైదా, రవ్వ యిస్తున్నారు.

సయ్యద్ బదుజాపై కేసు ఉపసంహరణ

ముఖ్యమంత్రి ప్రకటన

బెంగ్లూరు, డిసెంబరు 1

పార్లమెంటు సభ్యులు శ్రీ సయ్యద్ బద్రుద్దా, మాజీ మంత్రి శ్రీ గుండూరావు దాదా

విశాలాంధ్ర

1973 డిసెంబరు 3 సోమవారం

మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు

మునిసిపల్ కార్మికులను నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కోయి తూ రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో పేలాదిగావున్న మునిసిపల్ కార్మికులు గత బుధవారం ప్రదర్శనలు, సభలు జరిపారు. నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులకు, వారికి చెలిస్తున్న కనువుభత్యం, సిటీ కాంపెన్సెటరీ అలవెన్సులలోవున్న తేడా, 56 రోజుల సమ్మె కాలానికిగాను యింకా చెల్లించవలసినట్టి 26 రోజుల వేతనాల బకాయిల చెల్లింపు, చిన్నీ యూనిఫారాలు యివ్వాలనేవి వీరి యితర కోర్కెలు.

మునిసిపాలిటీల పరిపాలనఅంతా రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ డైరెక్టరేట్ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్నపుడు, ఆ సంస్థ ఉద్యోగుల్లో కొందరు యిప్పటికే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొంది - ఆ సౌకర్యాలను అనుభవిస్తున్నప్పుడు అదే సంస్థల క్రింద విధులను నిర్వహిస్తున్న కార్మికులకు నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు యివ్వడంలోకల అభ్యంతరా లేమిటో, ప్రభుత్వం మీనమేషాలు ఎందుకు లెక్కిస్తోందో అర్థం కావడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎన్నిసార్లో విజ్ఞప్తులు పంపుకోవడం జరిగింది. ప్రతిసారీ సాధ్యమైనంత త్వరలో సానుభూతితో పరిశీలించడం జరుగుతుందని వివిధ స్థాయిల్లో ప్రభుత్వ ప్రతినిధులు హామీ యివ్వడం జరిగింది. కాని ఎంతకాలానికి ఫలితం లేకపోవడంతో అసంతృప్తి చెందిన కార్మికులు తమ కోర్కెల సాధనకు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. అందులో తొలి చర్యగానే మొన్నటి ప్రదర్శనలు, సభలు జరిగినవి. ఈ ఆందోళన సంఘటితంగానూ, ఐక్యంగానూ నిర్వహించడానికి మునిసిపల్ కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు ఫెడరేషన్లు నిర్ణయించుకొని ఆ విషయం ప్రకటించాయి. ఇది హర్షణీయమైన పరిణామం.

మున్సిపల్ కార్మికుల యితర కోర్కెలు చాలా స్వల్పమైనవి. అందుకు విధానపరమైన నిర్ణయాల అవసరం కానీ, అభ్యంతరాలుకానీ లేవు. 56 రోజుల సమ్మెకాలానికి అందరికి వేతనాలు చెల్లించి మున్సిపల్ కార్మికుల విషయంలోనే ఎందుకు యింకా కొంత బకాయి పెట్టవలసి వచ్చిందో దురూహ్యం. అలాగే తక్కినవికూడా.

పై కోర్కెలను పరిశీలించి పరిష్కరించ వలసిన ప్రభుత్వం యిప్పటికే చాలా జాప్యం చేసింది. ఇంక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మునిసిపల్ కార్మికుల కోర్కెలను అమలు జరపాలి. వాటి సాధనకు మునిసిపల్ కార్మికుల ఐక్య ఆందోళన అవసరాన్ని గుర్తించిన కార్మిక సంఘాలు సంఘటిత కార్యాచరణద్వారా వాటి పరిష్కారం సాధించుకోగలవనడంలో సందేహం లేదు.

మద్రాసులోమూడు బస్సుల దగ్ధం

విద్యార్థుల ఆందోళన సందర్భంగా

మద్రాసు, డిశంబరు 1

ఆందోళన చేస్తున్న విద్యార్థులు మద్రాసులో నేడు మూడు ప్రభుత్వ బస్సులకు నిప్పు పెట్టారు. రాళ్ళు దువ్వి మరో అరు బస్సులకు తీవ్ర నష్టం కలుగచేశారు.

మౌంటురోడ్డు ప్రాంతంలో కొందరు దుండగులు మూడు బస్సులకు నిప్పుపెట్టారు. అయితేఎక్కువనష్టంకలగకుండా ముందుగానే అగ్నిమాపకదళంవారు మంటలను ఆర్పివేశారు.

పట్టణంలో వివిధ ప్రాంతాల్లో బస్సులమీదికి రాళ్ళు దువ్వినట్లు తెలియవచ్చింది. మౌంటురోడ్డు, వైనా బజారు ప్రాంతాల్లో షాపులపై దాడులు జరిగినట్లు వార్తలు వచ్చాయి.

విద్యార్థులు తమ తమ కళాశాలలోనే కూర్చుని, వచ్చయప్ప కళాశాలలో విద్యార్థులపై జరిపిన దాడులపై విచారణ జరపవలసిందిగా విద్యార్థులు డిమాండ్ చేశారు.

వర్యవసానంగా సిటీలోని అన్నికళాశాలలు మూతవడివున్నట్లే కనిపించాయి. అయితే వృత్తి కళాశాలలు, మహిళా కళాశాలలు మాత్రం మామూలుగా పనిచేశాయి. అనేక హైస్కూళ్ళ విద్యార్థులు కూడా కళాశాల విద్యార్థులతో కలిసి, ప్రదర్శనలు, ఊరేగింపులలో పాల్గొన్నారు.

తిరుచిరాపల్లిలో గత సంవత్సరం ఎల్ హాస్టల్‌లో జరిగిన ఘటనలను పురస్కరించుకుని తిరుచిరాపల్లి జిల్లా మాజీ కలెక్టరు, పోలీస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీస్ హౌసింగ్‌కంపెనీ సైన కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

కైవ్ హాస్టల్‌లోని విద్యార్థులపై దాడి జరుపుడు దాడులకు నవారిపై వెంటనే చర్యతీసుకోవలసిందిగా విద్యార్థులు ప్రస్తుతం ఆందోళన చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం యిదివరకే ఒక పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటును, ఆర్. డి. ఓ. ను సస్పెండ్‌చేసింది.

ఎంప్లాయీస్ యూనియన్ విజయం

గుంటూరు ఆర్. టి. సి. క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో

గుంటూరు, డిశంబర్ 1

ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. గుంటూరు.1 డిపో సహకార పరపతి సంఘ ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు ఎన్నికయ్యారు. మొత్తం 3 సీట్లకు ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు ఐ. ఎన్. టి. యు. సి. అభ్యర్థులపై పోటీ చేశారు. ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు 3 సీట్లను అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.

పరిశీలనలో జరిగిన వెంటనే డిపోలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో విజయం చేకూర్చిన కార్మికులకు వందనాలు తెలియచేస్తూ డిపో కార్యదర్శి శ్రీ మస్తాన్‌రావు ప్రసంగించారు. ట్రాఫిక్ కార్యదర్శి దేవయ్య. సహాయ కార్యదర్శులు శ్రీ సూర్యనారాయణ, ఇస్మాయిల్‌లు కూడా ప్రసంగించారు.

జిల్లాస్థాయిలో సహకార పరపతిసంఘ ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ అభ్యర్థులు 21 సీట్లకుగాను 18 సీట్లను గెలుపొందినందుకు, గెలిపించిన డివిజన్ కార్మికులను, విజయానికి కృషి సల్పిన కార్యకర్తలను గుంటూరు డివిజన్ ట్రాఫిక్ కార్యదర్శి శ్రీ దేవయ్య అభినందించారు.

డాక్టర్ మాలిక్ ప్రభృతుల విడుదల

ఢాకా, డిసెంబరు 1

బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటించిన సాధారణ క్షమాభిక్షక్రింద అప్పటి మంత్రి పాకిస్తాన్ గవర్నరు డాక్టరు ఎ యం. మాలిక్, ఆయన మంత్రివర్గ సభ్యులు నలుగురిని విడుదల చేస్తారు. విముక్తి పోరాట కాలంలో మూకుమ్మడిహత్యలకు పాక్‌సైన్యానికి సహకరించినందుకు వీరందరికి తీవ్ర శిక్షలు విధించిన విషయంతెలిసిందే.

దేశంలోని ప్రతిఒక్కరూ దేశ పునర్నిర్మాణ కృషిలో పాల్గొనేందుకు వీలుగా క్షమాదానాన్ని ప్రకటించామని బంగ్లా ప్రధాని ముజిబుర్ రహమాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

శ్రీ శరీన్‌తో ఉపాధ్యాయ నాయకుని చర్చలు

హైదరాబాద్, డిసెంబర్ 1

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నిన్నగవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. వి. శరీన్‌ను కలుసుకొని ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ సమస్యలను చర్చించి, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.

రాష్ట్రంలో 12 కాలేజీలను జీ ఆ లు కొన్ని కాలేజీలకు బకాయిలు, మున్సిపల్ టీచర్ల వేతనం నిమిత్తం నిధులను విడుదల చేసినట్లు శ్రీ శరీన్ ఆయనకు తెలియచేశారు.

వారం, పది రోజుల్లోపల మున్సిపల్ టీచర్లకు వేతనాలు, బకాయిలు అందగలవని ఆయన తెలిపారు.

మున్సిపాలిటీలు నూటికి నూరు పాళ్ళు విద్యాగ్రాంట్లుస్కూలుటీచర్ల, కాలేజిలెక్చరర్ల సమ్మె కాలాన్ని, సెప్టెంబరు 8 వ తేదీన ఉమ్మడి కార్యాచరణ సంఘ సమస్యను పరిష్కరించాలని, టీచర్లందరికి పెన్షన్ గ్రేడ్, కాలేజి టీచర్లకో హో అందరికి ఉదారంగా పింఛను ఎక్కువ 60 మే 19 తేదీనుండి అమలు జరుపాలని శ్రీ శ్రీరామమూర్తికోరారు.

అంతే గాకుండా టీచర్లకు ఇండి అద్దె అలవెన్సు, వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.

తన సహకారంతో సంప్రతించి తాను చేయగలిగినదంతా చేస్తానని శ్రీ శరీన్ సానుభూతి వ్యక్తం చేస్తూ సహకారం ఇచ్చారు.

ఇటీవల విడుదలైన నెం. 1154, 21.11.73 తేదీ జీ. వో.లని ఉదార స్వభావాన్ని అర్థంచేసుకొని జిల్లాపరిషత్ సెలక్టు కమిటీలు 1.10 73 నాటికి ఒక సంవత్సరం సర్వీసుగల కాంట్రాక్టు, నాన్‌పెన్షన్‌టీచర్లకు ప్రత్యేక ఇంక్రిమెంట్లు జారీ అందరినీ పెర్మనెంటుచేయగలరన్న ఆశాభావాన్ని శ్రీ శ్రీరామమూర్తి మరొక ప్రకటన ద్వారా ఆశాభావం వ్యక్తం చేశారు.

సంతాపం

విద్యుత్ ఉద్యోగుల నాయకుడు శ్రీ రామేశ్వరరావు అకాల, అసాధారణ మరణంపట్ల గాఢ సంతాపాన్ని శ్రీ శ్రీరామమూర్తి వ్యక్తం చేశారు

వారి కుటుంబానికి ఉపాధ్యాయుల తరపున సానుభూతిని ఆ ప్రకటనలో తెలియచేశారు

లఘు పరిశమల సమస్యల పరిశీలన

విజయవాడ, డిసెంబరు 1

రాష్ట్రంలోని లఘు పరిశ్రమల యూనిట్ల వివరాలను సేకరించనున్న నిర్బంధి శిక్షణా శిబిరం నవంబర్ 30న ఇక్కడ ప్రారంభమయింది. రాష్ట్రంలో 18వేల లఘుపరిశ్రమల ఉత్పత్తి, కార్మికుల, విదేశ మారక ద్రవ్యం, ముడి సరుకులను సంబంధించిన సమస్యలను యీ నిర్బంధి సభ్యులు అధ్యయనం చేస్తారు. 77 మంది యీ శిక్షణా శిబిరంలో పాల్గొంటున్నారు. నిన్న ప్రారంభమైనయీశిబిరంవచ్చే నెల 12వతేదీవరకు కొనసాగుతుంది.

పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఏ. ఆర్. సోమయాజులు శిబిరాన్ని ప్రారంభించారు ఇండస్ట్రియల్ ఎస్టేట్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ యస్. హెచ్. నిరోత్తికర్ ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యం రాధాకృష్ణమూర్తి, అసిస్టెంట్ ఎస్టేట్ ఇంజినీర్ శ్రీ వై. జి. యస్, రాఘవన్, లఘుపరిశ్రమల సర్వీసు సంస్థకు చెందిన శ్రీ కె వి. బలవంతరావు, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ.వి యస్.రాజులు సభలో ప్రసంగించారు. టెక్నికల్ ఆఫీసర్ శ్రీ జి వి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాష్ట్రంలోని లఘుపరిశ్రమల యూనిట్ల వివరాలను సేకరించేందుకు రాష్ట్రప్రభుత్వం 10 లక్షలు కేటాయించింది.

విజయవాడ శిక్షణా శిబిరానికి హాజరైన నిర్బంధి శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, ప్రకాశం జిల్లాలలోని లఘు పరిశ్రమల యూనిట్ల సమస్యను అధ్యయనం చేస్తారు.

లక్షా 16 వేల దొంగనోట్ల పట్టివేత

కోజికోడ్, డిసెంబరు 1

నెడిక్కడ ఒక లాడ్జిలో లక్ష 16 వేల రూపాయల దొంగనోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టు చేశారు.

సోవియట్ ఫిలిం ప్రదర్శనలు

గుంటూరు, డిసెంబరు 1

మద్రాసులోని సోవియట్ రాయబార కార్యాలయ సాంస్కృతిక శాఖ వారి సహాయంతో రాష్ట్ర ఇష్యూస్ అధ్యయన వేదిక నెల ఒకటవ తేదీ నుండి 9 వ తేదీ వరకు సోవియట్ సినిమా చేసు వర్యదిన కార్యక్రమం ఈ క్రింది విధంగా వుంటుందని రాష్ట్ర ఇష్యూస్ కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు

ఒకటవతేదీ ఒంగోలు, 2వ తేదీ ఏలూరు, 3వ తేదీ పశ్చిమగోదావరిజిల్లా 4,5 తేదీలలో కృష్ణాజిల్లా, 6 వ తేదీ నెల్లూరు జిల్లా, 7 వ తేదీ ప్రకాశంజిల్లా, 8, 9 తేదీలలో నెల్లూరు జిల్లాలో ఈ కార్యక్రమం వుంటుంది.

మద్రాసులోని రష్యన్‌భాష ప్రొఫెసర్ ఇ. యం. పెర్టవెవ్ పాల్గొంటారు.

పొలిట్‌బ్యూరోతో బ్రెజ్నెవ్ సమావేశం

మాస్కో, డిసెంబర్ 2

భారత్ పర్యటన నుండి తిరిగి వెంటనే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ మొన్న పొలిట్‌బ్యూరో సభ్యులతో సమావేశమయ్యారు.

తన పర్యటన వివరాలను వారికి తెలిపారు. తానిక్కడికి చేసినట్టుగా జరిగిన విషయాలు వివరాలు తెలుసుకున్నారు.

మాస్కోలో విమానాశ్రయంవద్ద అధ్యక్షుడు పోడ్గోర్నీ, విదేశమంత్రి గ్రోమీకో ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పిన తర్వాత అక్కడే ఒక గదిలో సమావేశం జరిగింది ప్రధాని కోసిగిన్ ఇంకా నల్లసముద్రం తీరాన సోచి నగరంలో విశ్రాంతి తీసుకుంటున్నారు విమానాశ్రయానికి వచ్చినవారిలో భారత రాయబార కార్యాలయ సిబ్బంది అధికార్లు ఉన్నారు.

బ్రెజ్నెవ్ చాలా హుషారుగా వున్నారు భారత అధికార్లతో చలోక్తులు విసిరారు విదేశాంగ మంత్రి గ్రోమీకో కజకస్తాన్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి ఎస్ చెద్ బ్రెజ్నెవ్ వెంటనే వచ్చారు

గొప్ప ముందడుగు

సోవియట్ శాంతి కార్యక్రమం భారత్ - సోవియట్ సంబంధాల మార్గంలో బ్రెజ్నెవ్ ఢిల్లీ పర్యటన పెద్ద ముందడుగు అని ఇక్కడి టెలివిజన్ వ్యాఖ్యాత విన్నవెప్పారు. బ్రెజ్నెవ్‌కు భారత ప్రజలిచ్చిన నీరాజనాలు, వారం రోజుల కార్యక్రమం,భారత ప్రకృతి, దేశ సమస్యలు విజయాలను అక్షమంది సోవియట్ ప్రజలు టెలివిజన్‌లో ప్రత్యక్షంగా చూశారు.

ఈ వార్తలను "ఎస్తోర్ శాంతి సహకారాలకు" అనే వారపత్రికలో "ప్రావ్దా సోవియట్ స్కాయారోస్యా" ప్రకటించాయి

శ్రీమతి గాంధీకి సందేశం

బ్రెజ్నెవ్ నిన్న మాస్కోవెళ్లా ప్రధాని శ్రీమతి గాంధీకి పంపిన సందేశంలో 'ఇదు పురి చర్చలు ఆనియారోనూ' ప్రసంధ మంతటా సానుకూల ప్రభావం కలిగిస్తాయి" అన్నారు.

ప్రజలకు కృతజ్ఞత

ప్రధాని శ్రీమతి గాంధీ ఇతర భారత నాయకులతో జరిపిన కార్యక్రమం ముమ్మరంగా ఉండడంవలన భారత్‌లో ఇతర ప్రాంతాలు రావడానికి దురదృష్ట వశాత్తూ కనీసం గంట కూడా తీరిక లేకపోయిందని మాస్కోవెళ్ళేముందు సి. టి. ఐ. వార్తాసంస్థకు రాసిన లేఖలో బ్రెజ్నెవ్ తెలిపారు.

"సమ్మెల్ని అభినందించిస్వాగతంపలికిన కార్మికులు, ప్రజాసంఘాలు, పత్రికలకు హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పాలని నేనూ, నా కామ్రేడ్స్ అనుకుంటున్నాం" అని తెలిపారు.

పలు నగరాల్లో టాక్సీడ్రైవర్ల సమ్మె

న్యూఢిల్లీ, డిసెంబరు 1

పెట్రోలు ధరలు తగ్గించాలని, లేదా సబ్సిడీలు పంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాపితంగా పలు నగరాలలో టాక్సీ డ్రైవర్లు, యజమానులు నేడు సమ్మె చేశారు.

అఖిలభారత టాక్సీడ్రైవర్ల యూనియన్స్ పిలుపు మేరకు ఈ సమ్మె జరిగింది. అన్ని శ్రేణులలో సమ్మె ప్రశాంతంగా జరిగింది

తమ డిమాండ్లను ఆమోదించకపోయినట్లయితే జనవరి 1 వ తేదీ నుండి నిరవధిక సమ్మెను ప్రారంభిస్తామని యూనియన్ ప్రతినిధి తెలియజేశారు.

ఢిల్లీలో 500 మంది టాక్సీడ్రైవర్లు తమ వాహనాలతో ప్రధానమంత్రి నివాసగృహం ఎదుట ప్రదర్శన జరిపారు.

అనంతరం తమ డిమాండ్లతో కూడిన ఒక మెమొరాండంను అక్కడి అధికారులకు అందజేశారు

బొంబాయి యూనియన్ ప్రకటన

సమ్మె సందర్భంగా టాక్సీ డ్రైవర్లపై పోలీసులు లాఠీఛార్జి జరిపినందుకు నిరసనగా మరో 24 గంటలు సమ్మె కొనసాగిస్తామని బొంబాయి టాక్సీ డ్రైవర్ల యూనియన్ ప్రకటించింది. పోలీసు లాఠీఛార్జీలో 40 మంది టాక్సీ డ్రైవర్లు గాయపడ్డారని తెలిపారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా వుంది.

లోక్ సభలో ప్రస్తావన

టాక్సీ డ్రైవర్ల సమ్మెను గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. యం. బెనర్జీ, సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీసమర్ గుహలు నేడు లోక్‌సభలో ప్రస్తావిస్తూ పెట్రోలు ధరలను పెంచటాన్ని తీవ్రంగా విమర్శించారు.

టాక్సీ డ్రైవర్ల చార్జీలను హెచ్చించాలని డిమాండ్ చేయడం లేదని, పెట్రోలు ధరలను మాత్రమే తగ్గించాలని డిమాండు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై పెట్రోలియం, రసాయనాల మంత్రి ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

శ్రీ బెనర్జీ అభిప్రాయాన్ని బలపరుస్తూ శ్రీ సమర్‌గుహ ప్రసంగించారు.

భారత-బల్గేరియాల సంయుక్త కమిషన్

న్యూఢిల్లీ, డిసెంబరు 1

భారత-బల్గేరియాల మధ్య ఆర్థిక,శాస్త్రీయ సాంకేతిక సహకారానికి సంబంధించి సంయుక్త కమిషన్‌ను మొన్న ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోఫియాలో వర్తమానం మార్పిడిచేసుకోవడం జరిగింది.

యువ వాణిజ్య వేత్తల హర్షం

భారత్-సోవియట్ ఒప్పందం పట్ల

న్యూఢిల్లీ, డిసెంబరు 1

వాణిజ్య సహకారంపై భారత్-సోవియట్ యూనియన్‌ల మధ్య కుదిరిన ఒప్పందంపట్ల యువ వాణిజ్యవేత్తల జాతీయ సంస్థ హర్షాన్ని వెల్లడించింది. దేశంలో ఉత్పత్తి కార్యక్రమాలు చురుకుగా జరగటానికి యీ ఒప్పందం దోహదం చేయగలదని తెలియజేసింది

1980 నాటికి భారత-సోవియట్ వాణిజ్యం రెండింతలు చేయటానికి జరిగే కృషికి నిరాశ్రమలు, వాణిజ్యరంగాలలోని పెట్టుబడిదారులు సహకరించగలరని సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీధర కదారి అభిప్రాయపడినారు

సోవియట్ ఎగుమతుల ప్రస్తుతం వున్న పారిశ్రామిక ఉత్పత్తిని పూర్తిగా వినియోగించు జరుపుకుంటు ఉత్పత్తిశక్తిని అధికంగా పెంచుటు చేయడానికి దోహదం చేయగలదని అన్నారు.

మధుమెహతా పత్రభాష్యం

"భారత స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని సోవియట్ యూనియన్‌కు తాకట్టు పెట్టడానికి భారత్ - సోవియట్ ఒప్పందం ఉద్దేశించబడిందని 'స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుమెహతా నేడు అహమ్మదాబాద్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పుకున్నారు ఒప్పందానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ప్రతిపక్షాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికలకు సంబంధించి భారత్, సోవియట్ సంయుక్త అధ్యయన బృందాన్ని ఏర్పాటుచేయటానికి కుదుర్చుకున్న ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ, దేశ భవిష్యత్‌ను నిర్ణయించవలసిందికూడా సోవియట్ యూనియనే అని దీని అర్థమని చెప్పుకున్నారు

ఆసియా దేశాల నుండి అమెరికా ఉపసంహరణవల్ల ఏర్పడే శూన్య భర్తీ చేయటానికి మాత్రమే ఆసియా సమిష్టి భద్రతా ప్రతిపాదన చేయబడిందని ఆరోపించారు

దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సేనచే

విముక్త ప్రాంతాలపై బాంబు దాడుల ఉధృతి

సైగాన్, డిసెంబరు 2

దక్షిణ వియత్నాంలో సైగాన్ సేనలు విముక్తి ప్రాంతాలపై ఈ వారం దాడి యెత్తున బాంబుదాడులు జరిపాయి.

10 నెలక్రితం కాల్పుల విరమణ మొదలయినప్పటినుండీ యిప్పటివరకూ ఎప్పుడూ యింతతీవ్రమైన దాడులుజరగలేదనికాత్కాలిక విప్లవ ప్రభుత్వం నిన్న ఇక్కడ ప్రకటించింది. విప్లవ ప్రభుత్వ రాజధానిగా వ్యవహరించబడే లాచినిన్‌కు ఉత్తరాన 6 కిలోమీటర్లదూరంలో గ్రామాలపై శుక్రవారం 78 పాట్లు కీలుబొమ్మ సేన విమానదాడులు చేసింది

ఆ గ్రామాలపై 500 బాంబులు గురిసింపగా అనేకమంది పౌరులు మరణించారు. గాయపడ్డారు. వందలాది గృహాలు ధ్వంసమయ్యాయి అని విప్లవ ప్రభుత్వ ప్రతినిధి యిక్కడ తెలిపారు.

ఇలా ఉండిగా కాంబోడియా సరిహద్దు వెంట "ఉత్తర వియత్నాం పదాతిదళం" టాంబంతో తమ బెటాలియన్‌పై విన్న దాడిచేసినట్లు సైగాన్ సేనాధినతులు క్రమబద్ధంగా వార్తలను ప్రచారంలో పెట్టిన్నారు. ఈ వార్తలూ, ఉత్తర వియత్నాం సార్వత్రిక దాడి చేస్తుందని థియూ హెచ్చరికలు అన్ని "అస్సురు కట్టుకథలు"గా యిక్కడి సంయుక్త సైనిక కమిషన్‌లో విప్లవ ప్రభుత్వ ప్రతినిధి కల్నల్ వోదాంగ్ గియాంగ్ చెప్పారు.

రాజధాని సైగాన్‌కు ఉత్తరాన కీలుబొమ్మ సేన విమానాలు నిన్న 125 దాడులు చేసినట్లు సైనికవర్గాలు వెల్లడించాయి.

నిక్సన్‌కు వియత్నాంపై బాంబుదాడి చేసే అవకాశం

వాషింగ్టన్, డిసెంబరు 2

ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన యుద్ధఅధికారాలబిల్లువల్ల వియత్నాంపై బాంబుదాడి జరిపించే అవకాశం అధ్యక్షుడు నిక్సన్‌కు రావచ్చునని కిసింగర్ అన్నారు.

పైగా ప్రభుత్వం ఆ అవకాశాన్ని వినియోగిస్తుందని కూడా అన్నారు.

పార్లమెంటు ఆమోదం పొందడానికి 60 రోజులకు ముందు అధ్యక్షుడు నిక్సన్ విదేశాలకు అమెరికా సేన పంపగల అవకాశాన్ని యుద్ధ అధికారాల చట్టం ఇస్తుందన్నారు. యీ బిల్లు గత నెలలో నిక్సన్ వీటోను తిరస్కరించి చట్టమయింది. అయితే బి-52 బాంబర్లతోసహా ఇండోచైనాలో అమెరికా సేనలను ప్రవేశపెట్టడానికి నిషేధించే చట్టాన్ని గత నెల చట్టం రద్దుచేస్తుందని ప్రభుత్వవిశ్వాస భావన. "దీన్ని ఎలా అర్థంచేసుకుంటారో అని కిసింగర్ అన్నారు. కాని యుద్ధ అధికారుల చట్టంవల్ల అంతకుముందున్న అధికారాలకన్నా అధ్యక్షుడు నిక్సన్‌కు రావచ్చునని కిసింగర్ అన్నారు.

పైగా ప్రభుత్వం ఆ అవకాశాన్ని వినియోగిస్తుందని కూడా అన్నారు.

పార్లమెంటు ఆమోదం పొందడానికి 60 రోజులకు ముందు అధ్యక్షుడు నిక్సన్ విదేశాలకు అమెరికా సేన పంపగల అవకాశాన్ని యుద్ధ అధికారాల చట్టం ఇస్తుందన్నారు. యీ బిల్లు గత నెలలో నిక్సన్ వీటోను తిరస్కరించి చట్టమయింది. అయితే బి-52 బాంబర్లతోసహా ఇండోచైనాలో అమెరికా సేనలను ప్రవేశపెట్టడానికి నిషేధించే చట్టాన్ని గత నెల చట్టం రద్దుచేస్తుందని ప్రభుత్వవిశ్వాస భావన. "దీన్ని ఎలా అర్థంచేసుకుంటారో" అని కిసింగర్ అన్నారు. కాని యుద్ధ అధికారుల చట్టంవల్ల అంతకుముందున్న అధికారాలకన్నా అధ్యక్షుడు నిక్సన్‌కు రావచ్చునని కిసింగర్ అన్నారు. పైగా ప్రభుత్వం ఆ అవకాశాన్ని వినియోగిస్తుందని కూడా అన్నారు.

వంద ఏళ్ల వలస పాలననుండి....

పోర్ట్‌మోర్స్‌బే(పాపావ్‌న్యూగినీ),డిసెంబరు 1

100 ఏళ్ళ ఆస్ట్రేలియా వలస పాలనను చేదించిన 2½ లక్షలమంది పాపావ్ న్యూగినీ ప్రజలు నేడు "స్వయం పాలన" వైపు మెల్లగా పురోగమనం ప్రారంభించారు.

వచ్చే ఏడాది సెప్టెంబరులో దేశ స్వాతంత్ర్యం ప్రకటించే ముందుగా మే నెలలో రాజ్యాంగం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి మైకేల్ సోమేర్ చెప్పారు

ఇంతకాలం పాపావ్‌న్యూగినీ పాలకుడుగా ఉన్న ఆస్ట్రేలియన్ లేబర్‌పార్టీ నేడు తన అధికారాన్ని ముఖ్యమంత్రికి అప్పగిస్తూ ఆస్ట్రేలియా హైకమిషనర్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

"పర్యవసానం" విచారించడానికి ఈ రోజు ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సంస్థలన్నీ మూసివేశాడు ప్రజలంతా ఇళ్ళలోనే ఉన్నారు. ప్రభుత్వ వాహనాలు పోలీసులకన్నగించి, పైన్యాన్ని అప్రమత్తతలో ఉంచారు. ఈ చర్యలకు కారణమేమిటో వివరాలు తెలియరాలేదు.

కలకత్తాలో 10వేల మంది ఉపాధ్యాయుల ప్రదర్శన

ధరల పెరుగుదలకు నిరసగా

కలకత్తా, డిసెంబరు 1

పుస్తకాలు, విద్యావరమైన యితర వస్తువులతో సహా నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా నిన్న యిక్కడ 10 వేల మంది ఉపాధ్యాయులు, విద్యా సంస్థలకుచెందిన యితర ఉద్యోగులు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలో రాష్ట్రంలో ప్రభుత్వం, ప్రయివేటు పాఠశాలలుచెందిన ఉపాధ్యాయులు,ఉద్యోగులు పాల్గొన్నారు. మొత్తం 16 ఉపాధ్యాయ సంఘాలు వేటి ప్రదర్శనను నిర్వహించాయి.

సుభాష్ మల్లిక్ స్క్వేర్‌నుండి ప్రదర్శన ఐయిలుదేరి ప్రధాన వీధులగుండా సచివాలయం దగ్గిరకి వెళ్ళింది. రాజభవన్ ఎదుట పోలీసులు ప్రదర్శకులను నిలిపివేశారు.

ప్రదర్శకుల తరపున ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రేను కలుసుకొని మెమొరాండాన్ని అందజేసింది.

నిత్యజీవితావసర వస్తువుల ధరలు వివరీతంగా పెరిగిపోయాయని, సామాన్య ప్రజలకు అందుబాటులోలేవని, అందుచేత 1969లో వున్న ధరల ప్రకారం అన్ని పుస్తకాలు, కిరసనాయిల్‌తో సహా నిత్యజీవితావసర వస్తువు లన్నింటిని సరఫరా చేయడం ప్రభుత్వం బాధ్యత అని మెమొరాండంలో పేర్కొన్నారు.

బస్సుఛార్జీల పెంపుకు నిరసనగా ఆందోళన

బస్సుఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాపితంగా ఆందోళనను ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు పక్షానికి సహా అన్ని జాతీయపక్షాలు, కాంగ్రెసుపార్టీ, విద్యార్థి యువజన విభాగాలు నిర్ణయించాయి

పెంచిన బస్సుఛార్జీలు నేటినుండికలకత్తాలోను, పొరుగు జిల్లాలలోను అమలులోకి వస్తాయి

పెంచిన ఛార్జీలను వెల్లించవలసని అన్ని పార్టీలు, సంస్థలు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ విడివిడిగా ప్రకటనలు చేశాయి. ధరల పెంపుదలను ఉపసంహరించుకొనే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావటానికి ఆందోళనకు సన్నద్ధంకావలసిందిగా పిలుపు యిచ్చాయి.

నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలతో యిప్పటికే ప్రజలు అనేక యిబ్బందులకు గురౌతున్నారని. అందుచేత బస్సు ఛార్జీలను పెంచడం న్యాయసమ్మతం కాదని ఈ పార్టీలు తెలియజేశాయి.



రైలు ప్రమాదాలకు గురైనవారికి నష్టపరిహార మిచ్చేందుకు రైల్వే టికెట్లపై సర్‌చార్జీ విధింపుకు కేంద్రం న

వారంలోగా నూతన నాయకుని ఎంపిక

పత్రికా సమావేశంలో దీక్షిత్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 1

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకుని పేరును ప్రధాని శ్రీమతి గాంధి వారంరోజులలోపుగా ప్రకటించగలరని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడిక్కడ సూచించారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్ శర్మతోపాటు పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

"మా అంచనాలను ప్రధానమంత్రి ముందు వుంచుతాము. ఏమైనా అదనపు సమాచారం కావలసివస్తే, రాష్ట్ర నాయకులను ఢిల్లికి పిలిపించి అమె తెలుసుకుంటారు" అని ఆయన అన్నారు.

నాయకత్వ సమస్యపై పరోక్షంగా తన అభిప్రాయాలు జరుపవలసిన అవసరం వుందనిపించాను దావిందటంలేదని ఆయన చెప్పారు.

"నూతన నాయకుని గురించిమేము ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి యం. చంద్రశేఖరం ఇంకా పలువురి అభిప్రాయాలను తెలుసుకుంటూనే వున్నారు" అని ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన కొంతమంది లెజిస్లేటర్లు ప్రారంభించిన సంతకాల సేకరణ ఉద్యమానికి ఎక్కువ ప్రాముఖ్యత నివ్వవద్దు. లెజిస్లేటర్లు తమ అభిప్రాయం తెలిపేందుకు, కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయనన్నారు.

"ఒక నిర్దిష్టమైన వ్యక్తినో నాయకునిగా ఎన్నిక చేయటంతో రాష్ట్రంలో సుస్థిరత ఏర్పడుతుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా "సుస్థిరత కోసం మేము పని చేస్తున్నాము. రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో వుంచుకుని జాగ్రత్తగా మేము వ్యవహరిస్తున్నాము" అని ఆయనన్నారు.

రాష్ట్ర నాయకులకు సహాయ పడటంలో తాము నిర్వహిస్తున్న పాత్ర సుస్థిరతకు, అభివృద్ధికి అనుకూల పరిస్థితులను నెలకొల్పుతుందని ఆయన చెప్పారు.

నూతన నాయకుని ఏ విధంగా నిర్ణయిస్తారని ఒక విలేకరి ప్రశ్నించగా, వున్నవారిలో ఉత్తమ వ్యక్తిని, తక్కువ మందికి అభ్యంతరకరమైన వ్యక్తిని ఎన్నుకోవలసి వుంది" అని ఆయనన్నారు.

మొదట తెలంగాణా వారికి, అదేవిధంగా ఆంధ్ర ప్రాంతం వారికి అమోదయోగ్యమైన వ్యక్తిని ఎన్నిక చేయటం కష్టమైన పనేనని ఆయన చెప్పారు.

నూతన నాయకుని నిర్ణయించటంలోదాలా ఆలస్యం జరిగిందనిఒక విలేకరి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఆయన నిరాకరించారు.

"వైదొలగుతున్న నాయకుణ్ణి తిరిగి అదే పదవిలోనియమించేసమస్యేలేదు. నాయకత్వ సమస్యపై జరిగినచర్చలలో ప్రస్తావనకురాని అభ్యర్థిని కూడా నియమించే సమస్యలేదు. అని ఆయన చెప్పారు.

సంతకాలు సేకరించేందుకు ఒక దార్శనికుడైనట్టి వ్యక్తి ప్రయత్నించటం పట్ల శ్రీ దీక్షిత్ అసంతృప్తిని వ్యక్తం చేశారు

శంకర్‌దయాళ్ శర్మ ప్రకటన

నూతన నాయకుని నిర్ణయించేందుకు ప్రధాని శ్రీమతి గాంధీ వారంరోజుల కంటే ఎక్కువ వ్యవధి తీసుకోరని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ నేడిక్కడ చెప్పారు.

రు. 11 లక్షల డిపాజిట్లు సేకరణ

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌చే

విజయవాడ, డిసెంబర్ 1

పంజాబ్ నేషనల్ బ్యాంకు గత 11 రోజులలో పట్టణంలో రు. 11 లక్షల ఐదువేల రూపాయల డిపాజిట్లను సేకరించింది.

డిపాజిట్ల సమీకరణ పక్షోత్సవాల అయిదో రోజు సందర్భంగా బ్యాంకు కార్యాలయంలో నిన్న జరిగిన సభలో మానేజర్ శ్రీ వి. శె. శ్రీవరన్ యీ సమాచారాన్ని వెల్లడించారు.

ఈ 15 రోజులలో 230 అకౌంట్లను ప్రారంభించామని ఆయన తెలిపారు. 1969 లో 3 గుంటు సిబ్బందితో ప్రారంభమైన తమ బ్యాంకుకు నేడు దేశంలో దాదాపు వేయికాంటు వున్నాయన్నారు.

సభకు అధ్యక్షత వహించిన కృష్ణాజిల్లా పోలీసుసూపరింటెండెంట్ శ్రీ హెచ్. జి. దొర ప్రసంగిస్తూ ప్రజలుఅనవసర ఖర్చులు చేయక బ్యాంకులలో డిపాజిట్‌చేసి దేశ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. డి. ఐ. జి. శ్రీ శె. మునిస్వామి సభకు హాజరయ్యారు

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల ఏరియా మానేజర్ శ్రీ వి. యస్. బ్యాంకాజన్ ప్రసంగిస్తూ రెండు రాష్ట్రాలలో 25 బ్రాంచీ లున్నాయని, మరో రెండు బ్రాంచీలను త్వరలో ప్రారంభించనున్నామని వెల్లడించారు.

విజయవాడ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ వచ్చిపులుసు వెంకటసుబ్బారావు ప్రసంగిస్తూ గాంధీనగర్ లేదా గవర్నరుపేటలో మరో బ్రాంచీ ప్రారంభించాలని కోరారు.

చిన్న పిల్లలు, మహిళలు, పురుషులలో 9 మంది లక్కీ అక్కౌంట్‌హోల్డర్లకు బహుమతులను ఆయన అందచేశారు. బహుమతులను అందుకున్న వారిలో సంవత్సరం పసిపాప ఉషారాణి వున్నది.

శ్రీ యస్. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. (వి. వి.)

దేశవ్యాపితంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిరసన సమ్మె

1974 మార్చి ఆఖరివారంలో

హైదరాబాద్ డిసెంబర్ 1

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తేవడానికి దేశ వ్యాపితంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు 1974 మార్చి చివరి వారంలో ఒక రోజు నిరసన సమ్మె జరుపుతారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు నిన్న ఇక్కడ విలేకరులకు చేసిన ఒక పత్రికా ప్రకటనలో సమ్మె ఏ తేదీన జరిగేది 1974 ఫిబ్రవరి మొదటి వారంలో భోపాల్‌లో జరిగే కార్యవర్గ సమావేశం నిర్ణయిస్తుందని తెలిపారు.

సమ్మెకు సమయత్తమయ్యే కార్యక్రమంలో భాగంగా 1974 జనవరి 19 వ తేదీన దేశవ్యాపితంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ప్రదర్శనలు జరుపుతారని ఆయన తెలిపారు.

అవసరాల ప్రాతిపదికపై వేతనం, కరవు పెనుగులు మేరకు పూర్తి పరిహారమిచ్చే కరువు భత్యం, 8.33 శాతం కనీస బోనస్, నిర్బంధింప బడిన ఎన్. జి. వోల విడుదల. డిస్మిస్ చేయబడిన ఉద్యోగులను తిరిగి నియమించుట, ఉద్యోగుల సంఘాలను రిజిస్టర్ యూనియన్ హక్కులు, ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నిబంధనలను రద్దు చేయడం మొత్తం 18 డిమాండ్ల సాధనకై ఉద్యోగుల ఆందోళన చేయనున్నారని ఆయన తెలిపారు.

యువకునిచే స్విస్ విమానం స్వాధీనం

జెనీవా, డిసెంబరు 1

చిన్న విస్టల్‌నుపరించిన 18 సంవత్సరాల యువకుడు స్విస్ డి. సి 8 జెట్ విమానాన్ని 3 30 గంటలపాటు తన స్వాధీనంలోవుంచుకున్నాడు. తరువాత, తికావిలేకరులరూపంలో పోలీసులు ఆ యువకుని అరెస్టు చేశారు.

ఆ యువకుడు ఎవరైనదీ పోలీసులు యింతవరకు గుర్తించలేదు జూరిచ్, జెనీవాల మధ్య యువకుడు విమానాన్ని తన స్వాధీనంలోకి తీసుకున్నాడు.

న్యూయార్క్ నగరానికి టిక్కెట్లు, అనేక దాడులు గురౌతున్న ఆఫ్రికా ప్రజల సహాయార్థం 50 వేల డాలర్లను యివ్వాలని యువకుడు డిమాండ్ చేశాడని స్విస్ ఎయిర్ లైన్స్ ప్రతినిధి తెలిపారు.

విమానం జెనీవాలో దిగిన తరువాత 145 మంది ప్రయాణీకులు, 12 మంది సిబ్బంది విమానం నుండి బయటకి వెళ్ళటానికి యువకుడు అనుమతించాడు. పత్రికా విలేకరులను కలుసుకోవాలని ఆ యువకుడు కోరాడు. విలేకరుల రూపంలో పోలీసు అధికారులు వెళ్ళి యువకుణ్ణి అరెస్టు చేశారు.

భారత్ చలనచిత్రాల దిగుమతి తగ్గింపు

శ్రీ లంక సంకల్పం

కొలంబో, డిసెంబరు 1

భారతీయ చలనచిత్రాల దిగుమతి క్రమంగా తగ్గించి, చివరకు నిషేధించాలని శ్రీ లంక ప్రభుత్వం సంకల్పించింది

శ్రీ లంక వ్రణాళికామంత్రి పార్లమెంటులో సవరణను 29 వ తేదీన పై విషయాన్ని తెలియజేశారు.

లోకోసిబ్బంది పనిగంటలు తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

వివిధ రైల్వే మండలాల్లో నేడు లోకో రన్నింగ్ సిబ్బంది పనికాలాన్ని 14 గంటల నుంచి 10 గంటలకు తగ్గించారు.

పై మేరకు రైల్వేమంత్రి శ్రీ మిశ్రా గతవారం పార్లమెంటులో హామీ ఇచ్చారు.

రెండెడ్ల బండిని సిటీబస్సు ఢీకొనగా ఒకరి మృతి

గొల్లపూడి సమీపంలో

విజయవాడ, డిసెంబరు 1

గొల్లపూడి సమీపంలో 25 వ నెంబరు సిటీబస్సు విన్న ఒకరెండెడ్ల బండిని ఢీకొనగా బండిని నడుపుతున్న ఒకవ్యక్తి అక్కడి కక్కడే మరణించాడు.

సిటీబస్సు, రెండెడ్ల బండి అడ్డరోడ్డు నుండి గొల్లపూడి వైపు వస్తున్నాయి సిటీబస్సు బండిని ఢీకొనగా బండిని నడుపుతున్న శ్రీ షేక్ జాన్ అక్కడి కక్కడే మరణించాడు. ఒక ఎద్దుకూడ అక్కడికక్కడే మరణించింది మరో ఇద్దరు వ్యక్తులు గాయాలు తగిలాయి. రెండవ ఎద్దుకు కూడ గాయాలు తగిలాయి డ్రైవర్‌సిటీబస్సును నిర్లక్ష్యంగా వేగంగాను నడుపుతున్నాడని పోలీసులు తెలిపారు. డ్రైవర్‌ను అరెస్టు చేశారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శె. రామమూర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. శ్రీనివాసరావులు దర్యాప్తు చేస్తున్నారు (వి. వి.)

విద్యుత్ ఉత్పాదక కేంద్రాల ఏర్పాటులో సోవియట్ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

భారత - సోవియట్‌ల మధ్య జరిగిన 15 సంవత్సరాల ఆర్థిక ఒప్పందం క్రింద భారత్‌లో 20లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పాదక కేంద్రాలను నెలకొల్పటంలో సోవియట్ సహాయం చేస్తుంది.

ఈ కేంద్రాలను నెలకొల్పేందుకు పెద్ద ఎత్తున బొగ్గు సరఫరా చేయటంతోపాటు, పవర్ ట్రాన్స్‌మిషన్ పద్ధతిని అభివృద్ధి పరచవలసివుంది.

1978-79 సంవత్సరంనాటికి అక్కడ పెట్టుకున్న 3.4 కోట్ల కిలోవాట్ల విద్యుత్ ఉత్పాదనను భారత్ సాధించేందుకుగానూ హరిద్వార్ విద్యుత్ ఉత్పాదన కేంద్రానికి అవసరమైన విడిభాగాలను, ఇతర పరికరాలను సోవియట్ సరఫరా చేస్తుందని భావించబడుతోంది.

భారత్‌లోని విద్యుత్ ఉత్పాదక కేంద్రాలలో ఇంజనీర్లకు శిక్షణ నివ్వటంతోపాటు, 1974-75 సంవత్సరంలో బస్సులను, హెడ్రల్‌సెట్లను కూడా సోవియట్ సరఫరా చేస్తుంది.

రాంచిలోని భారీ యంత్ర పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీ కవసరమైన పరికరాలను కూడా సోవియట్ సరఫరా చేయవచ్చునని తెలుస్తున్నది.

వాణిజ్య నౌకల సర్వీస్ ఒప్పందం

ద్వైపాక్షికప్రాతిపదికపై వాణిజ్య నౌకల సర్వీసును క్రమబద్ధం చేయటానికి సంబంధించిన ఒప్పందంపై భారత్, సోవియట్‌లు త్వరలో సంతకాలు చేయనున్నాయి.

పెదవడ్లపూడి పంచాయతి ఎన్నికలు

మంగళగిరి, డిసెంబరు 1

పెదవడ్లపూడి పంచాయతి నవంబర్ 27 వ తేదీన జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌గా శ్రీ వల్లూరి రామకృష్ణప్పు ఎన్నికయ్యారు. పంచాయతిలో మొత్తం 13 స్థానాలున్నాయి

ఈ పంచాయతి ఎన్నికలలో కాంగ్రెస్, స్వతంత్ర, మార్క్సిస్టుపార్టీ, ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించిన అభ్యర్థులు ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశారు. కమ్యూనిస్టుపార్టీ ఒంటరిగానే పోటీ చేసింది.

కమ్యూనిస్టుపార్టీని ఓడించేందుకు కైవసం చేసుకోవాలని ఆ యువకుడు కోరాడు. ఇలా ఉండగా తుఫాను, సిరియా లెబనాన్ రంగాలనుండి తాము కాల్పులను ఎదుర్కొంటూ వచ్చినట్టు ఇజ్రాయిల్ ప్రకటన చేసింది.

అక్టోబర్ 22 రేపటకు ఇజ్రాయిల్ ఉపసంహరించుకోకుండా మొండివైఖరి చేపట్టడం కంటే మహాసభకు రోహకారి కాదని సోవియట్ రాయబారి వ్లాడిమిర్ విన్నోగ్రాడోవ్ అమెరికా రాష్ట్ర డిపార్టుమెంట్ హెన్రీ కిస్సింజర్‌కు పాడక్ చెప్పారని ఎ.ఎఫ్.పి కథనం.

హిమాచల్ ప్రదేశ్‌లో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ

త్వరలో నిర్మాణం

సిమ్లా, డిసెంబరు 1

బిలాస్‌పూర్ జిల్లాలో రు 38 కోట్ల వ్యయంతో త్వరలో న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం కాబోతున్నది. ఈ ఫ్యాక్టరీలో రోజూ 200 టన్నుల న్యూస్ ప్రింట్ ఉత్పత్తి అవుతుంది.

పాసింజర్ రైళ్ళకు అదనపు బోగీలు

విజయవాడ, డిసెంబరు 1

రేపల్లె తెనాలి - గుంటూరు సెక్షన్‌లో పాసింజర్ రైళ్ళకు రేపటినుండి అదనపు బోగీలను తగిలించాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది.

ప్రతి రైలుకు 4 మూడవ తరగతిబోగీలు అదనంగా తగిలించ బడతాయి.

న్యూయార్క్, టైరోల్లో ఉన్నత స్థాయి చర్చలు

న్యూయార్క్, డిసెంబర్ 2

ప్రతిష్టంభించిన ఇజ్రాయిల్ ఈజిప్టు చర్చలు తిరిగి కొనసాగించేందుకు న్యూయార్క్, టైరోల్లో గురువారాత్రి ఉన్నత స్థాయి సంప్రదింపులు సాగాయి

న్యూయార్క్‌లో జరిగిన ప్రధాన కార్యదర్శి వాల్‌హీమ్ తన సహాయ కార్యదర్శి ద్వారా అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్‌తో మాట్లాడారు. టైరోల్, సోవియట్, అమెరికా దూతలతో అధ్యక్షుడు సాదాత్ వేర్వేరుగా చర్చించారు చర్చల్లో ఈజిప్టు జాతీయ భద్రతా సలహాదారు హఫీజ్‌ఇస్మాయిల్ కూడా పాల్గొన్నారు.

ఇలా ఉండగా ఈజిప్టు, సిరియా లెబనాన్ రంగాలనుండి తాము కాల్పులను ఎదుర్కొంటూ వచ్చినట్టు ఇజ్రాయిల్ ప్రకటన చేసింది.

అక్టోబర్ 22 రేపటకు ఇజ్రాయిల్ ఉపసంహరించుకోకుండా మొండివైఖరి చేపట్టడం కంటే మహాసభకు రోహకారి కాదని సోవియట్ రాయబారి వ్లాడిమిర్ విన్నోగ్రాడోవ్ అమెరికా రాష్ట్ర డిపార్టుమెంట్ హెన్రీ కిస్సింజర్‌కు ఎఫ్.పి కథనం.

కేంద్ర ఉద్యోగులచే వేతనాల తిరస్కృతి

వేతన కమిషన్ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలకు నిరసన

న్యూఢిల్లీ, డిసెంబరు 1

మూడవ వేతన కమిషన్ సిఫారసులపై ప్రభుత్వం చేసిన నిర్ణయాలకు నిరసనగా ఈ రోజు దేశవ్యాపితంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వేతనాలను తిరస్కరించారు.

రాజధానిలో సెంట్రల్ సెక్రటేరియట్, తంతితపాలా, ఆదాయంపన్ను, ఆడిటర్ జనరల్ ఆఫీసుల ఉద్యోగులంతా వేతనాలను నిరాకరించారు.

వేతన నిరాకరణ సమ్మె దేశ వ్యాపితంగా జయప్రదమైందని కేంద్రఉద్యోగుల సమాఖ్య ప్రతినిధి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లోని అనేక పట్టణాల్లో కేంద్రప్రభుత్వ ఉద్యోగులు నేడు వేతనాలను నిరాకరించారు

ఈ కార్యక్రమం విజయవాడలో విజయవంతమైంది. ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ డి వెంకటేశ్వరరావు అధి నంధనలు తెలియజేశారు

ఏలూరు టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజన్‌లోని అన్ని బ్రాంచీలు, ఏలూరు, పీమవరం, పాలకొల్లు బందరు, గుడివాడ, నూజివీడు, తణ్ణవల్లి, ఉయ్యూరు జగ్గయ్యపేటలలో తంతి తపాల ఉద్యోగులు వేతనాలను నిరాకరించి ప్రభుత్వానికి నిరసన తెలియచేశారు

వేతనాల నిరాకరణ ఉద్యమాన్ని విజయవంతం చేసినందుకు తంతితపాల ఉద్యోగుల సమన్వయఏలూరు డివిజన్ కార్యదర్శి శ్రీ వి సుబ్బారావు హర్షం ప్రకటించారు.

రాజమండ్రి డివిజన్‌లోని అన్ని బ్రాంచీలలోనూ తంతి తపాల ఉద్యోగులు వేతనాల నిరాకరణ ఉద్యమాన్ని విజయవంతంగా పాటించినట్లు రాజమండ్రి టెలిగ్రాఫిక్ ఇంజనీరింగ్ డివిజన్ తంతి తపాల ఉద్యోగుల కార్యదర్శి శ్రీ డి శ్రీరాములు తెలిపారు

విశాఖపట్టణం బందరు పట్టణాల్లోని కేంద్రప్రభుత్వ ఉద్యోగులు మొత్తం వేతనాలు నిరాకరించారు.

పాట్నా, మద్రాసు, పనాజీ భువనేశ్వర్ పట్టణాల్లో కేంద్ర ఉద్యోగులు నేడు వేతనాలు పుచ్చుకోలేదు.

"అప్రమత్తతతో వుండటం అవసరం"

శ్రీ జగ్‌జీవన్‌రామ్

గ్వాలియర్, డిసెంబరు 1

పాక్ ప్రధాని భుట్టో ప్రకటనల దృష్ట్యా, దేశం అప్రమత్తతతో ఉండడం అవసరమని రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ తెలియజేశారు.

జమ్ము, కాశ్మీర్ సమస్యను భుట్టో ప్రస్తావించడం అసంగతమని అన్నారు ఎందుచేతనంటే కాశ్మీర్ సమస్య ఎప్పుడో పరిష్కారమైపోయిందని, మధ్యప్రదేశ్ పరిధిలో కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అన్నారు పైనిబంధనలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పై నిబంధనలు ఎవరికీ నష్టం కలిగించవని అన్నారు. పైనిబంధనలకు సంబంధించి పెండింగ్ విజ్ఞప్తులను పరిష్కరించామని చెప్పారు

అగ్నేయ రైల్వే లోకో సిబ్బంది సమ్మె విరమణ

కలకత్తా, డిసెంబరు 2

అగ్నేయ రైల్వే, ఖరగ్‌పూర్ డివిజన్ లోకో సిబ్బంది ఆకస్మికంగా ప్రారంభించిన సమ్మె గత అర్ధరాత్రి తరువాత విరమించారని రైల్వే అధికారి నేటి వుదయం తెలియచేశారు

వెంటనే రైళ్ళరాక పోకలు మామూలుగానే ప్రారంభమయ్యాయని ఆ అధికారి తెలిపారు

ఈరోజు ఉదయం హౌరాకురావాల్సివున్న పూరి-హౌరాఎక్స్‌ప్రెస్, ప్యాసెంజర్ రైళ్ళను రద్దుచేసినట్లు, హౌరా నుండి బయలుదేరే అన్నిరైళ్లు మామూలుగా నడవబడతాయని ఆ అధికారి వెల్లడించారు.

తమిళనాడులో సిండికేట్, కాంగ్రెస్‌ల ఎన్నికల పొత్తు

అశోక్ మెహతా వివరణ

అహ్మదాబాద్, డిసెంబరు 1

తమిళనాడులో కాంగ్రెస్, సిండికేట్‌ల ఎన్నికల పొత్తు అన్నా డి.యం.కె. కమ్యూనిస్టుపార్టీలకు వ్యతిరేకంగా పోరాడటానికే నని సిండికేట్ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా తెలియచేశారు.

తమిళనాడులో కాంగ్రెస్, సిండికేట్ ఎన్నికల పొత్తు ఇతర రాష్ట్రాలలో సిండికేట్ అనుసరించే కాంగ్రెస్ వ్యతిరేక విధానాలకు అతిక్రమం కాదని ఆయన అన్నారు.

శ్రీ కామరాజ్ చేస్తూవున్న భావాలకు వ్యతిరేకంగా కృషిసల్పుతున్న నాయకుడని, ఆయన సిండికేట్‌కు ఎంతో ప్రతిష్టను చేకూర్చారని శ్రీ మెహతా అన్నారు

గతంలో దురదృష్టవశాత్తు కాంగ్రెస్ డి యం. కె రోజు చేతులు కలపవలసిన, డి. యం. కె. అ రాష్ట్రంలో జరగవలసిన జరిగిందని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఎ డి. యం. కె. జరపబడుతున్నదని, కాంగ్రెసు జరపవలసిన కమ్యూనిస్టులు ఇప్పుడు ఎ డి యం.కె.ను జరపవచున్నారని ఆరోపించారు.

తమిళనాడులో ఎ. డి యం. కె, కమ్యూనిస్టుల ప్రాధాన్యతహేతువాదాన్ని శ్రీ కామరాజ్ అంగీకరించలేరని, ఈ ప్రత్యేక పరిస్థితుల్లో కాంగ్రెస్, సిండికేట్‌ల పొత్తు అవసరమైందని ఆయన చెప్పుకొన్నారు

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిని మీ వద్ద, మిరప, పూరగాయలు మరియు పేడకనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు-దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి:
టాట్లీస్ ఇండియా లిమిటెడ్
బిజినెస్ అండ్ టెక్నికల్ యూనిట్
21 శేషాద్రి స్ట్రీట్, టాంబరం 400 001
మద్రాసు, కలకత్తా, బొంబాయిలలో గూడా లభించగలదు.

TATA FISON RALLIS

అ మనుష్యులకు మరియు జంతువులకు విషపాయకరం.



మండపేట హరిజనుడిపై భూస్వాముల చిత్రహింస

హైదరాబాద్, డిసెంబర్ 1

తూర్పు గోదావరిజిల్లా మేడూరులో పాతికేళ్ళ హరిజన యువకుడు కొమ్మారపు సుబ్బారావును స్థానిక భూస్వాములు పెడరెక్కలువిరిచికట్టి, దూలానికి వేలాడదీసి దారుణంగా హింసించిన సంఘటన నేడిక్కడ తెలియవచ్చింది.

ఆరేళ్ళ క్రితం కంచిరపర్రలో జరిగిన హరిజనుడి సజీవ దహనాన్ని జ్ఞప్తికి తెచ్చే రీతి అత్యాచారం నవంబర్ 29 న జరిగింది

20 రోజులక్రితంచేసిన తప్పుకుక్షమాపణ కోరాలని భూస్వాములు ఆ యువకుణ్ణి పాశవికంగా హింసించడంతో అతని ఒళ్ళంతా విపరీతంగా కాలిపోయింది ఇప్పుడతను మండపేట ప్రభుత్వ ఆస్పత్రిలో క్రమంగా కోలుకుంటున్నాడు. మండపేట పోలీస్ స్టేషన్‌లో ఈ విషయమై కేసు రిజిష్టర్ చేయబడిందనీ, డిప్యూటీ సూపరింటెండెంట్ (కాకినాడ) దర్యాప్తు సాగిస్తున్నారనీ అధికార ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

సోవియట్‌తో భారత్ ఒప్పందాలు: శ్రీమతి గాంధీ సమర్థన

హరిద్వార్, డిసెంబరు 2

సోవియట్ యూనియన్‌తో భారత్ చేసుకున్న ప్రయోజనకరమయిన ఒప్పందాలను ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ దృఢంగా సమర్థించారు.

"అన్నిఅంశాలపై స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే భారత్ విధానంపై అది ఏ విధంగానూ ప్రభావం కలిగించబోదు" అని స్పష్టంచేశారు.

ఒక బహిరంగ సభనుద్దేశించి తర్వాత జరిగిన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. ఈ ఒప్పందాలవల్ల భారత్ దేశం యింకా సోవియట్ వర్గంలోకి పోతుందని చెప్పడం పొరపాటు అలాంటి అరోపణలు నిరాధారమైనవి అన్నారు

దేశంలో కొరతలు

ప్రధాని ప్రసంగం

అలహాబాద్, డిసెంబరు 1

ఇటీవల సంవత్సరాల్లో సిమెంట్, ఇనుము, ఎరువులు తదితర వస్తువుల అవసరం పూర్తిగా పెరిగినందువల్ల వాటికి కొరత ఎర్పడిందని, వాటి ఉత్పత్తి తగ్గిస్థాయిలో లేదని ప్రధాని శ్రీమతి గాంధి నేడిక్కడ బహిరంగ సభలో అన్నారు.

ఆమె అంతకు మునుపు ఇక్కడికి దగ్గరగా ఉన్న కిచన్‌పూర్‌వద్ద సంపుసెనార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో యింతకు ముందు మధ్యలో నిర్విరోధంగా అనేక ప్రాజెక్టులను తిరిగి చేపట్టడం జరుగుతుందన్నారు.

గ్వాలియర్‌లో తిరిగి కర్ఫ్యూ

భోపాల్, డిసెంబరు 1

నేటి రాత్రి గ్వాలియర్ పట్టణంలో తిరిగి కర్ఫ్యూ విధించారు. విద్యార్థుల ఆందోళన మూలంగా కర్ఫ్యూ విధించారు.

భీమవరం కమిషనర్ పగసాధింపు చర్యలు

రాష్ట్రకమ్యూనిస్టువాయరుల రాయబారం

హైదరాబాదు, డిసెంబరు 1

కార్మికులపై భీమవరం మునిసిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ పాల్పడ్తున్న పగ సాధింపుచర్యలను వెంటనే ఆపివేయాలని డిమాండ్‌చేస్తూ, కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అండ్ పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావులు నిన్న మునిసిపల్ డైరెక్టర్ వద్దకు రాయబారం వెళ్ళారు.

భీమవరం కమిషనర్ చర్యపై వెంటనే రిపోర్టు తెప్పించి చర్య తీసుకొంటామని డైరెక్టర్ హామీ యిచ్చారు

భీమవరం మున్సిపల్ కార్మికుల నిరశనం కొనసాగింపు

భీమవరం, డిసెంబరు 1

భీమవరంలో మున్సిపల్ కార్మికులు రిలే నిరాహారదీక్షలు గత 10 రోజులుగా కొనసాగుతున్నాయి.

శ్రీ చినలక్ష్మయ్యకు డ్యూటీ సక్రమంగా చేయలేదని ఆరోపిస్తూ రు. 5 జరిమానా విధించారు. గత నాలుగురోజులుగా అదికారులు పగసాధింపు చర్యలను అవలంబిస్తూ జరిమానాలు విధిస్తున్నారు.

నేడు శ్రీయుతులు యస్. సుబ్బారావు, యస్. చిన హుచయ్య, వి. రాజారావులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

లైట్ రూఫింగ్స్ లిమిటెడ్ సగర్వంగా ప్రకటిస్తోంది.

Literoof

- మెత్తదిది, వగలనిది
- ఎండ, వానలకు పాడవదు
- పురుగులు పట్టవు.
- వేసవికాలంలో చల్లదనాన్నీ, చలికాలంలో వెచ్చదనాన్నీ ఇస్తుంది.
- కాలే ప్రమాదం లేదు
- ఎక్కువ కాలం మన్నుతుంది చౌకగా లభిస్తుంది

వివరములకు మీకు దగ్గరగానున్న మా స్టాకిస్టులను సంప్రదించండి లేనిచోట మా ప్రాంతీయ సంపిణిదార్లను వివరాంది తెలుసుకొనండి.

అన్ని ధరలు పెరిగిననూ - "లైట్ రూఫ్" మూడు సంవత్సరములుగా ధర పెంచలేదు.

లైట్ రూఫ్
మూడు రకాల్లో దొరుకుతుంది.

అర్డినరీ	- ఒక షీట్ రూ. 4.60
డీలక్సు	- ఒక షీట్ రూ. 5.60
సూపర్ డీలక్సు	- ఒక షీట్ రూ. 6.60

పన్నులతో సహా.

లైట్ రూఫింగ్స్ లిమిటెడ్
విదేశీ పరిజ్ఞానంతో ఉత్పత్తిచేసే ఒక్కగానొక్క సంస్థ.
6, కస్తూరి రంగా అయ్యంగార్ రోడ్,
మద్రాసు-600018 ఫోన్: 74904/74905

సంపిణిదారులు: బాలాజీ అండ్ కంపెనీ, చెర్లపల్లివారి స్ట్రీట్, గవర్నర్ పేట, విజయవాడ-2 Tel 74979

Ready For Sale! Rush Your Order Today !!

SOVIET NOVELS SERIES

FAMOUS NOVELS OF SOVIET WRITERS

		Page	Pesric
1. Mother	-Maxim Gorky	450	2-75
2. Resurrection	-Tolstoy		6-00
3. The Idiot (in two Parts) Each Part	-Fydor Dostoyevsky		5-50
4. How the Steel was Tempered (in two Parts) Each Part	-Nikolai Ostrovsky		4-00
5. No Ordinary Summer (in two Parts) Each Part	-Konistantin Fedin		6-00
6. Ordeal (in two Parts) Each Part	-Alexei Tolstoy		7-00
7. Virgin Soil Upturned (in two parts) Part I	-Mikhail Shalakhov		3-80
Part II			4-00
8. The Road to Life (in three parts) Each Part	-Makarenko		1-85
9. The Fisherman's Son	-Vilis Lacis	631	3-00
10. Two Captains	-Nenianim Kaverin	670	4-95
11. The Conflagration	-Konstantin Fedin	566	4-00
12. The Hot Snow	-Yuri Bondrev	525	4-25
13. Girls	-Boris Bedny	268	2-30
14. The Forty First	-Boris Lavrenyov	190	2-05
15. Sequel to a Legend (From the Diary of a Young Man)	-Anatoly Kuznetsov	300	0-85
16. Early Joys	-Konstantin Fedin	518	3-20
17. Volokolamsk Highway	-Alexander Bek	372	2-40

రేపటి డాక్టర్లకు ఈనాటి సందేశం!
రమణీయ రంగుల రంగవల్లి
నేడు చూడండి!
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

గుస్తావ్ హుసాక్‌కు స్వాగతం

మనదేశ పర్యటనకు ఈరోజు వస్తున్న మన నిజమైన మిత్రుడు, జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుస్తావ్‌హుసాక్‌కు భారత్ హృదయపూర్వక స్వాగతమిస్తుంది.

బెల్గ్రేడ్ భారత్ పర్యటన ముగియటంతోనే ప్రారంభమైన డాక్టర్ హుసాక్ పర్యటన ప్రపంచ సోషలిస్టు శిబిరంలో భారత్ స్నేహ సహకార సంబంధాలు యింకా సన్నిహితమై, సామ్రాజ్యవాద వ్యతిరేక, శాంతి పటిష్టతాధ్యేయాలు యింకా బలోపేతమౌతాయి

జెకోస్లావేకియాలో 1968 లో సంభవించిన విషాదకరమైన ఘటనపై అనంతరం కనీ వినీ ఎరుగని రీతిలో ఎదురైన యిబ్బందుల్లో కూడా సోషలిస్టు ఎలిశాల పరిరక్షణకు కార్మికవర్గాన్ని సమీకరించిన సాహసవంతుడు హుసాక్ అని ప్రపంచ మంతా తెలుసు

యుద్ధానంతర యూరప్ చరిత్రలో 1968 వాస్తవంగా చరిత్రాత్మకమైనమలుపు సోవియట్, ప్రపంచ సోషలిస్టు శిబిరం తోడ్పాటుతో గుస్తావ్ హుసాక్ ఆయన అనుచరులు నిర్వహించిన పాత్రవల్లనే యూరప్‌లో సౌమనస్య వాతావరణం నెలకొని, ప్రపంచ వ్యాప్త చరిత్రమాలు సంభవించి, ప్రస్తుత నూతన దిశగా పురోగమనం పాదుకుగడుస్తున్నది

మార్క్సిజం-లెనినిజం మరియు కార్మిక వర్గ అంతర్జాతీయతా ప్రాతిపదికను పునరుద్ధరించి, 1968 సంక్షోభంవల్ల ఏర్పడ్డ దుష్పరిణామాల నుండి జెకోస్లావేకియాను గట్టుకుచేర్చి గత మూడు సంవత్సరాల్లో దేశాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశారు. గుస్తావ్ హుసాక్ జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం అదేంలో నోట్ల ముమ్మరం, ఆర్థిక వ్యత్యాసాలు గత చరిత్రకు సంబంధించిన అంశాలుగానే మిగిలిపోయాయి

జాతీయాదాయం ఆజ్ఞానికన్నా మించి పెరిగిపోతున్నది. నూతన నాయకత్వం కార్మికవర్గం వుంచిన విశ్వాసం కార్మికుని ఉత్పాదకశక్తిలో కనిపిస్తున్నది

సోషలిస్టు జెకోస్లావేకియా మనకు ఎప్పుడూ మిత్ర దేశంగానే వుంది. మన దేశ స్వాతంత్ర్యానంతరం అభివృద్ధి కార్యక్రమాల్లో అది విశిష్ట పాత్ర పోషించిన పాత్ర క్రమబద్ధమైనది డాక్టర్ హుసాక్ నాయకత్వంలో అది మన విశ్వసనీయమైన మిత్రునిగా నిలిచింది బంగ్లాదేశ్ విముక్తి పోరాటం సందర్భంగా దాని వైఖరే అందుకు తార్కాణం

ఇటీవల జెకోస్లావేకియాను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ సందర్శించినప్పుడు ప్రకటించిన ప్రగాఢ స్నేహ సౌహార్దతలు, ఆ దేశం వల్ల మొత్తం భారత ప్రజలకుగల అభిప్రాయాలను తెలియజేస్తున్నాయి

గుస్తావ్‌హుసాక్‌కు భారతకమ్యూనిస్టుపార్టీ హృదయపూర్వక స్వాగతమిస్తుంది

మార్క్సిజం - లెనినిజం, కార్మికవర్గ అంతర్జాతీయతా సన్నిహిత సంబంధాలతో మన పార్టీ, మహత్తు జెకోస్లావేకియా పార్టీ! వెనవేసుకొని వుంటాయి డాక్టర్ హుసాక్‌ను అభినందిస్తుంటే, నిరంతరం మార్క్సిస్టు-లెనినిస్టు మరియు కార్మికవర్గ అంతర్జాతీయతాస్వభావంగల కమ్యూనిస్టుపార్టీని పునరుజ్జీవింపజేసి, తిరిగి జెకోస్లావేకియా ప్రజల నాయకత్వ స్థానాన్ని చూరగొని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన అంగంగా నిలిచిన నాయకత్వాన్ని అభినందించటమే అవుతుంది

హుసాక్ పర్యటనవల్ల ఉభయ దేశాలకు పరస్పర ప్రయోజనకరంగా వున్న స్నేహ, సహకార సంబంధాలు ప్రపంచ శాంతి యింకా బలపడగలవని భారత కమ్యూనిస్టు పార్టీ విశ్వసిస్తున్నది

ఇది భారత్‌లోని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులకు యింకా చేయూత నిచ్చి, ప్రజాస్వామ్యం సాంఘిక పురోగమనానికి దేశంలోని కార్మికవర్గం జరిపే పోరాటానికి ఉత్తేజాన్నిస్తుంది

గుస్తావ్ హుసాక్‌కు స్వాగతం! భారత్-జెకోస్లావేకియా స్నేహ సహకారాలు వర్ధిల్లాలి! జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ వర్ధిల్లాలి!

యన్. కె. కృష్ణన్

అంతర్జాతీయ పరిస్థితిపై చర్చకు డిమాండ్ లోక్‌సభలో

న్యూఢిల్లీ, డిసెంబరు 1

అంతర్జాతీయ పరిస్థితిపై చర్చకు లోక్‌సభలోని ఎలుగుపక్ష ప్రతిపక్ష పక్షాలు డిమాండ్ చేశారు.

ఆసియా సమిష్టి భద్రతా ప్రతిపాదన, పశ్చిమాసియా పరిస్థితిపై చర్చ జరగాలని ఇండిపెండెంటు పక్షాలు శ్రీ ఏ జి మావ్‌లంకార్ కోరారు సోషలిస్టుపార్టీ పక్షాలు శ్రీ మధు దండావతే, కమ్యూనిస్టు పార్టీ పక్షాలు శ్రీ హిరేన్ ముఖర్జీలు ఆయన డిమాండ్‌ను బలపరచారు.

పక్షాల డిమాండ్‌ను విదేశాంగ మంత్రికి తెలియజేస్తానని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రమూమయ్య తెలిపారు

హౌసింగ్ బోర్డు ఇండ్ల కేటాయింపుపై హైకోర్టు స్టే

హైదరాబాద్, డిసెంబర్ 1

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ శ్రీరాములు రాష్ట్ర హౌసింగ్ బోర్డుకు వ్యతిరేకంగా శ్రీ ఎన్ రామానుజాచారి, శ్రీమతి ఏ ఆర్. పద్మాబాయి దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను అమలుతీరాలు

తక్కువ ఆదాయంవచ్చే వర్గాలకు ఇళ్ళు కేటాయింపడానికి డిసెంబరు 2 వ తేదీన జరిగేలాట్లుడ్రాపై శాశ్వతిక స్టే మంజూరు చేశారు

పంజీవరెడ్డి నగర్ కాలనీలో తక్కువ ఆదాయం వర్గాల బందలో నివసిస్తున్న పిటిషనర్లు లాట్స్ ద్వారా పంపిణీ చేసిన కేటాయింపు చట్ట విరుద్ధం, రాజ్యాంగ వ్యతిరేకమని వారు వాదించారు.

విశాఖ రేవులో రు. 2.74 కోట్లు అదనపు ఆదాయం

విశాఖపట్టణం, డిసెంబరు 1

వేర్పాటు ఉద్యమం పరిణామంగా విద్యుత్ కొరత రవాణా పడిపోయినప్పటికీ, 1972 73 సంవత్సరంలో విశాఖ పోర్టులో నిర్వహించబడిన సరుకుల్లో రు 2.94 కోట్లు అదనంగా సంపాదించింది

కొన్ని నౌకలు రేవులో వుండిపోవడం వల్ల, నరుదుగా ఎగుమతి, దిగుమతులు తక్కువగా జరిగినందువల్ల రాకపోకలు పడిపోయాయని రేవు అధికారులు తెలియజేశారు

ఈ సంవత్సరంలో మొత్తం ఆదాయం రు 9.89 కోట్లు అంచనా కాగా రు 8.20 కోట్లు అయాయి

పోర్టు హార్బరు పాడైపోవు చెందిన సముద్ర కెరటాలను నిలువు చేయడానికి కొనసాగిస్తున్న బారియర్ నిర్మాణం, తదితర కార్యక్రమాలు సంతృప్తికరంగా జరుగుతున్నాయని తెలిపారు

భారత ఆహారసంస్థ మాజీ ఛైర్మన్‌పై చార్జిషీటు దాఖలు

అవినీతి ఆరోపణలపై

న్యూఢిల్లీ, డిసెంబరు 1

భారత ఆహారసంస్థ మాజీ ఛైర్మన్ శ్రీ ఇక్బాల్‌సింగ్‌పైన అవినీతి, మోసం, అందగొండితనాలకు పాల్పడినట్లు కేంద్ర నేర నిరోధకశాఖ చార్జిషీటు దాఖలుచేసింది

ఢిల్లీ స్పెషల్‌జడ్జి కోర్టులో నేరారోపణ పత్రాన్ని శ్రీ వి పి సింగ్లా దాఖలుచేశారు.

శ్రీ ఇక్బాల్‌సింగ్ ఒక వ్యాపార సంస్థనుండి మార్కెటువరకన్నామించిఆవహానెను కొనడం ద్వారా, ఆ వ్యాపార సంస్థనుండి అందం లీచుకొన్నట్లు, ఇందువలన ఆహార సంస్థకు విపరీతంగా నష్టం సంభవించినట్లు ఆరోపణ ఎత్రంలో పేర్కొన్నారు.

ఆ వ్యాపార సంస్థకు సంబంధించిన మరో ఇద్దరు వ్యక్తులపైన కూడా నేరమారోపించబడింది

1974 జనవరి 10 వ తేదీన విచారణకు హాజరు కావల్సిందిగా కోర్టు శ్రీ ఇక్బాల్ సింగ్‌కు, ఆ ఇద్దరు వ్యక్తులకు సమన్లు జారీ చేసింది.

పాక్ ప్రధానికి అబ్దుల్లా హెచ్చరిక

శ్రీనగర్, నవంబరు 30

కాశ్మీర్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవలదని షేక్ అబ్దుల్లా పాక్ ప్రధాని భుట్టోను హెచ్చరించారు

నేడిక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవే బదులు పాక్ సమస్యలను పరిష్కరించటానికి ప్రయత్నించాలని ఆయన భుట్టోను కోరారు.

శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతంలో మైనర్ ఇరిగేషన్ పథకాలు

— శరీన్ వెల్లడి

హైదరాబాద్, నవంబరు 30

శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి పెట్టుబడులను ఉత్పత్తి కాలం తగినంతగా లేకపోయినప్పటికీ, పూర్తి కంట్రిబ్యూషన్ పనులతో మైనర్ ఇరిగేషన్ పథకాలను గిరిజన అభివృద్ధిసంస్థ చేపట్టవచ్చునని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీకాకుళం గిరిజన అభివృద్ధిసంస్థ కార్యక్రమాల్లో మైనర్ ఇరిగేషన్ పథకాలను అభివృద్ధి చేయడం ఒకటి 30 లక్షల జనాభా గలిగిన గ్రామాలకు ఈ పథకాలు వర్తిస్తాయి

ఏజన్సీ ప్రాంతంలో నిర్మించిన బడిన అనేకమైన మైనర్ ఇరిగేషన్ పథకాలు పెట్టుబడికి తగినట్లుగాక, ఉత్పత్తి 0.5శాతం కన్నా తక్కువగా వుండటం చేత ప్రభుత్వం పై నిర్ణయం తీసుకొన్నట్లు గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ వి శరీన్ నేడిక్కడ తెలియచేశారు

ఐ.ఎన్.టి.యు.సి, మజ్దూర్ యూనియన్ల దుశ్చర్యలు

నూజివీడు, నవంబర్ 29

ఆర్ టి సి డిపోలో ఈ రోజు జరుగుతున్న క్రెడిట్ సొసైటి ఎన్నికలలో పోటీ చేస్తున్న ఐ ఎన్ టి యు సి మజ్దూర్ యూనియన్‌లు అమాయకులైన కార్మికులను మోసగించి ఓటింగ్‌లో పాల్గొనకుండా జరిపిన దుశ్చర్యలో ఒక కార్మికుడు ప్రాణాపాయస్థితి మండి బయటపడిన ఉదంతం తెలియ వచ్చింది.

28 వ తేదీ రాత్రి శ్రీ ఆర్. రామారావు అనే క్లీనరు డ్యూటీలోవుండి గేట్‌పాస్‌పై బోజనానికి వెళ్తుండగా శివాలయం సమీపానగల ఐ యన్ టి యు సి వారి ఆఫీసు వద్దకు రాగానే ఐ ఎన్ టి యు సి, మజ్దూర్ యూనియన్లకు చెందిన కొందరు అయన్ను అటకాయించి, ఆఫీసులోకి గుంజుకు వెళ్ళి, అక్కాహాల్‌లో ఎదో కలిపి ఒక గ్లాసు బలవంతాన త్రాగించారు

శ్రీ రామారావు అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయారు ఇది తెలిసి కొంతమంది అయన్ను హాస్పటల్‌కు తరలించి, చికిత్స చేయించారు

డాక్టరు పోలీసులకు, మేజిస్ట్రేట్‌కు ఈ విషయం తెలియచేశారు.

మేజిస్ట్రేట్ శ్రీ రామారావు నుండి వాంగ్మూలం తీసుకొనగా శ్రీ రామారావు పై విషయాలను వివరంగా తెలిపారు

పోలీసులు కేసు రిజిష్టరు చేశారు శ్రీరామారావు చేత వాంతి చేయించిన ఎదార్థాన్ని రసాయనిక పరీక్షకు పంపినట్లు తెలుస్తుంది.

ఎరువుల కల్తీకి జరిమానా

హుజూర్‌నగర్, డిసెంబర్ 1

నల్లగొండజిల్లా హుజూర్‌నగర్‌లో ఉన్న కలిపిన అమ్మోనియా సల్ఫేట్టు ఐడిన శేషయ్య అనే వర్తకునికి రు 500 లు మున్సిఫ్ మేజిస్ట్రేటు జరిమానా విధించారు జరిమానా చెల్లించని ఎడల 10 మాసాల శిక్ష అనుభవించాలని కూడా తీర్పు ఇవ్వడం జరిగింది

సెప్టెంబరు 19 న ఈ కేసు స్థానిక సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామలింగారెడ్డి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేశారు

నవంబరు 21 న తీర్పు చెప్పడం జరిగింది.

'జీసస్ ప్రేమగాథ' చిత్రానికి నిరసన

కొచ్చిన్, డిసెంబరు 1

"ఏసుక్రీస్తు ప్రేమకలాపాలు" అన్న చిత్రాని నిరసనగా డెన్మార్క్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు జరుపుతామని ఇండియన్ కాథలిక్ యూత్ కమిషన్ అధ్యక్షులు శ్రీ ఏ. పి ఆస్టిన్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ సినిమా ప్రదర్శనను భారతప్రభుత్వం నిషేధించాలని ఆయన డిమాండు చేశారు ఈ చిత్ర నిర్మాణంవల్ల భారత్ క్రిస్టియన్ హృదయ వేదనను డెన్మార్క్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తెలియపరచాలని ఏ పి. ఆస్టిన్ చెప్పారు

కొండేపూడిలో అగ్నిప్రమాదం

165 ఇళ్ళు అగ్నికాహుతి

భీమవరం, నవంబరు 30

కొండేపూడి గ్రామంలో ఈనెల 28 వ తేదీన దాదాపు 165 ఇళ్ళు అగ్నికాహుతి అయినాయి

దాదాపు 3 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు అందనా వేస్తున్నారు

అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఇళ్ళవద్ద ఎవరూ లేరు వ్యవసాయ కూలీలు, పేద రైతులు కావడంచేత వనులకై పొలాలకు వెళ్ళి వున్నారు అగ్నిప్రమాదంలో వారు సర్వస్వం కోల్పోవడం జరిగింది

ప్రభుత్వం వెంటనే తగు సహాయం చేయాల్సి వుంది (వి వి)

జర్నలిస్టుల ముసుగులో సి. ఐ. ఎ. ఏజెంట్లు

వాషింగ్టన్, డిసెంబర్ 1

విదేశాలలో ఉన్న అమెరికా పత్రికా విలేకరులలో 36 మందికి పైగా గూఢచారి శాఖ సి. ఐ. ఎ, ఏజంట్లుగా పని చేస్తున్నారని అధికార వర్గాలు బయట పెట్టినట్లు "వాషింగ్టన్ స్టార్ న్యూస్" పేర్కొనింది

ఈ విలేకరులలో అత్యధికులు, ఫ్రీలాన్స్ రైటర్లుగాను స్ట్రింగర్‌లుగాను పనిచేస్తున్నారు ఈ పనికు ఎడెంట్లు ఎప్పుడూ ఒక్కసారి పత్రికకూ పూర్తిగా విలేకరులుగా ఉండరు వీరిలో అత్యధికులు అమెరికా పౌరులు

ఇలాంటివారికి సంబంధించిన 40 పేర్లు సి ఐ ఎ పైళ్ళలో వున్నాయి ఓవర్సీర్ గూఢచారుల నడ్డతినిమిత్తంవారికి సి ఐ ఎ డైరెక్టర్ విలియం కాల్‌బే రెండు నెలల క్రితమే ఉత్తర్వు చేశారు

అయితే తమ విలేకరు లెవ్వరో చెప్పడానికి ఆ "అధికారవర్గాలు" నిరాకరించాయని వాషింగ్టన్ స్టార్ న్యూస్ కథనం మొత్తంమీద జర్నలిస్టుల ముసుగులో దాదాపు 30 మంది గూఢచారులను కాల్‌బే ఉంచుకున్నాడు వాస్తవ తదితర వ్యవహారాలపై తక్కువ సర్వేలెన్స్‌తో నడిచే పత్రికలకు 8 మంది జర్నలిస్టు గూఢచారుల్ని దఖలిచ్చి ఉంచాలనుకుంటున్నారు సి ఐ ఎ సాధారణంగా దాదాపాం నుండి అనేకమంది జర్నలిస్టులు సంపాదకులతో సంబంధాలుంచుకునే వద్దతిని అలాగే నిర్వహించాలని ఆయన భావిస్తున్నాడు

కాంపెన్‌సేటరీలీవ్‌పై త్వరలో నిర్ణయం

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఓవర్‌టైమ్ చేసినందుకు ఇచ్చేసగటు అలవెన్సులుబదులుగా కాంపెన్‌సేటరీ ఇవ్వటం పై ప్రభుత్వం త్వరలో తుది నిర్ణయం తీసుకుంటుందని లోక్ సభలో కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దాంగోవిందవర్మ తెలియ చేశారు

ఈ విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోన్నప్పటికీ, ఓవర్‌టైమ్ పద్ధతిని రద్దుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు

ఒక వారంలో 48 గంటలకు పైగా ఓవర్ టైమ్ చేసిన వారికి మాత్రమే సగటు అలవెన్సును ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయనన్నారు

అనకాపల్లి చెరుకు పరిశోధన కేంద్రం వజ్రోత్సవాలు

అనకాపల్లి, డిసెంబర్ 1

కేంద్ర వ్యవసాయశాఖ ఎకోయమంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ వచ్చే నెల 8 వ తేదీ సాయంత్రం 5 గంటలకు విశాఖపట్టణం జిల్లా అనకాపల్లిలోని చెరకు పరిశోధన కేంద్రం వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు, ఈ ఉత్సవాలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో జరుగుతాయి

మున్సిపల్ వర్కర్సు కోర్కెల దినం

పొన్నూరు, డిసెంబరు 1

గత నెల 28 న గుంటూరుజిల్లా పొన్నూరులో మున్సిపల్ వర్కర్సు దినోత్సవం పెద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వనుపులేటి సుబ్బారావు నాయకత్వాన మునిసిపల్ ఆఫీసుకు కోర్కెల పత్రం సమర్పించారు

తన పరిధిలోగల కోర్కెలను పరిష్కరిస్తానని మీరాలా వారి విషయం ప్రభుత్వానికి తెలియచేస్తానని మునిసిపల్ ఆఫీసరు శ్రీ ఎన్ పి. పాంబిదనాయుడు తెలియ చేశారు

సభలు-సమావేశాలు

నల్గొండజిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల విస్తృత కార్యవర్గ సమావేశం దేశంబరు 5 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది శ్రీయుతులు ఎ పుల్లారెడ్డి, వి ప్రభాకర్ హాజరవుతారు

* * *

పశ్చిమ గోదావరిజిల్లా సోషల్‌వెల్ఫేర్ అండ్ క్రియేటివ్ వెల్ఫేర్ సర్వీసెస్ అసోసియేషన్ వార్షిక మహాసభ డిసెంబరు 12 వ తేదీన నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరుగుతుంది

అలహాబాద్ బంద్

అలహాబాద్ డిసెంబరు 1

పోలీసు జులుంకు వ్యతిరేకంగా నేడు విద్యార్థుల పిలుపుపై అలహాబాద్‌లో బంద్ జరిగింది

భార్య భర్తల కలహాలు ఎలాంటి ప్రభావాన్ని కలుగజేస్తాయి చూడండి "వింతకథ"

తప్పక చూడండి! జగజ్జంకం

కడుపునిండా అన్నం పెట్టలేకపోయానని బాధపడ్తున్నావా బాబూ! లేదమ్మా! నిండిపోయింది కడుపునిండిపోయింది!
శ్రీతిమాప్రొడక్షన్స్
మరపురాని మనిషి
కథ, మాటలు కొడిగేరి రామారావు దర్శకత్వం ఎన్.ఎన్.భట్ అన్నపూర్ణా, రిలీజ్

డిసెంబర్ 14 విడుదల!
సాంధ్యశ్రీ ప్రొడక్షన్స్ ఉదయం ఆటతో
మనువు మనసు
రెండు చిటికెన వేళ్ళు కలిస్తే పెళ్ళి! రెండు బొటన వేళ్ళు కలిస్తే బావు! కొందరి జీవితంలో పెళ్ళికి, బావుకి అంత తేడావుండదు!
కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం పి. చిన్నపరెడ్డి

ప్రత్యేక విలువైనపోటీ (ఉచిత ఎంట్రీ)

నగదు బహుమతి రు 10,000 గెలవండి, లేక ఉచిత పోటీలో విలువైన బహుమతులు గెలవండి ప్రతి ఒక్క బహుమతికో విడిభాగాలు ఉచితం మొదటిది. (1) స్కూటరు, లైసెన్స్ లేక రు 3000/- రెండవది. 20 నగదు బహుమతులు ఒక్కొక్కటి రు 100 మరియు (100) వండర్ 70 మేజర్ హి ఫి 4 బ్యాండ్లు అల్‌వర్లా ట్రాన్సిస్టర్ (జపాన్) ధర రు 420 మూడవది 20 నగదు బహుమతులు ఒక్కొక్కటి రు 120/- మరియు (70) వండర్ లీలప్స్ అల్‌వర్లా ట్రాన్సిస్టర్ 3 బ్యాండ్లు జపాన్ మోడల్ ధర రు 270/- నాల్గవది. (20) రు 170/- లు ఖరీదుగల రిస్టువాచీలు - రు 70/- లు నగదు మాత్రం

ప్రశ్న 4 (నాలుగు) నుండి 13 (పదమ్మిది) వరకుగల అంకెలను వుపయోగించి నిలువుగా, అడ్డంగా మూలంగా ఎటుకూడినా మొత్తం 46 (నలభై ఆరు) వచ్చునట్లు పూర్తి చేయాలి ఒక అంకె ఒకసారి మాత్రమే వుపయోగించాలి

ముగింపుతేదీ: 17-12-73 తెరచుతేదీ 17-12-73

మీ సమాధానం పూర్తిచేసినమాటో తెల్లకాగితం మీద హిందీ లేక ఇంగ్లీషులో వ్రాసి పంపండి. ఒక కుటుంబం ఒకే సమాధానం పంపాలి పోటీ నిబంధనం ప్రకారం ఒక్కొక్క పోటీ ప్రవేశదారు ఒక్కొక్క బహుమతి పొందవచ్చును మా నిబంధనలు నిర్ణయాలే చివరివి, మరియు చట్టబద్ధమైనవి వలిజాలను 40 పైసలు స్టాంపులు పంపండి

Advertisement Manager, WESTERN TRADE AGENCY
Post Box No. 1168, DELHI-6

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి 3000వ ఆఫీస్ నేడే ప్రారంభం

స్టేట్ బ్యాంక్ తన పురోభివృద్ధి సాధనలో మరో ఘన విజయాన్ని సాధించింది. దీనియొక్క 3000వ ఆఫీసు ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లాకు చెందిన రాయగడలో శనివారం ప్రారంభించబడుతోంది దీనిలోని మరో విశేషం, అది వ్యవసాయాభివృద్ధి శాఖ కావడమే

అనుబంధ బ్యాంకుల యొక్క 1600లకు పైగా గల ఆఫీసులతో కలిపి స్టేట్ బ్యాంక్ గ్రూపుకు నేడు 4600కు పైగా ఆఫీసులు గలవు

ఈ విధంగా స్టేట్ బ్యాంక్ సామాన్య ప్రజానీకానికి మరింత దగ్గరవుతోందన్నమాట—పొదుపు పథకాలను ప్రోత్సహించి, ఆ పొదుపు సొమ్మును అభివృద్ధి రంగాలకు మళ్ళిస్తోంది, ప్రజలకావశ్యకమైన ఆహారోత్పత్తిని పెంపొందించడంలో వ్యవసాయదారులకు సహాయం చేస్తోంది, పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాల అభివృద్ధికి సహాయం చేస్తోంది, మరియు ఎందరెందరో ప్రజలకు ఎన్నో ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది

జాతీయాభ్యుదయాన్ని సాధించాలనే గమ్యాన్ని దృష్టిలో వుంచుకొని అత్యంతోత్సాహంతో ముందుకు పురోగమిస్తోంది స్టేట్ బ్యాంక్

సాధించిన ప్రగతికి విదర్శనాలు	
1955లో జాతీయకరణ	ఆఫీసుల సంఖ్య
జరిగినవనాడు	477
1962వ సంవత్సరంలో	1000
1970వ సంవత్సరంలో	2000
1973వ సంవత్సరంలో	3000



రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
నిర్మాత ధర్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకత్వం టి. లెనిన్ బాబు
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ జి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామకోటయ్య, ముద్రణ: జ్యోతిష్మతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ. 520004R. No-1138/57